పి.జియస్. జి. ఎలక్ట్రిక్ మోటార్స్
పంపింగ్ సెట్లు
½ హెచ్. పి. నుండి 30 హెచ్. పి. వరకు
డిస్ట్రిబ్యూటర్లు
పి. వి. మాధవరావ్ సన్సు అండ్ కం.
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
ఫోన్: 74286.

సంపుటం 12 సంచిక 73 రిజిష్టర్ నం H 45 స్థాపితం 1928

గోలకొండపత్రిక

18—3—1959 హైదరాబాద్ బుధవారం
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.
4 పేజీలు 7 నయాపైసలు

FENNER INDIA
PYRAMID
BELTING
Authorised Stockists:
CHANDULAL T. PARIKH (P.) LTD.
NIZAMABAD • SECUNDERABAD • WARANGAL
Tele 113 6388 106

సైనికసహాయం ఇండో-పాక్ సమస్యల పరిష్కారానికి అవరోధం

అమెరికా ఉద్దేశం ఏమైనా ఫలితం వికృతమౌతున్నదని శ్రీనెహ్రూ

శిఖరాగ్ర చర్చలకు ఐక్ సిద్ధపడుతున్నందుకు హర్షం

న్యూఢిల్లీ మార్చి 17

భారత ప్రధాని శ్రీనెహ్రూ యీవేళ లోక సభలో విదేశాంగ వ్యవహారాలశాఖ డిమాండ్లపై చర్చకు జవాబిస్తూ శిఖరాగ్ర చర్చలకు ఐసెన్‌హోవర్ సంసిద్ధతను వెల్లడించినందుకు హర్షం ప్రకటించి అన్ని దేశాల ప్రజల సాధారణ అభిప్రాయాలవల్ల సంఘటనల ఒత్తిడివల్ల ప్రభుత్వాలూ నాయకులూ చివరకు సంప్రదింపుల పద్ధతికి దిగాల్సి వస్తున్నట్లున్నదన్నారు,

చర్చ సందర్భంగా కొందరు సభ్యులు భారతదేశ విదేశాంగ విధానం చాలర్లు రూబుళ్ళ మెరమెరమీద ఆధారపడి ఉందని ఆరోపించినందుకు శ్రీనెహ్రూ విచారం వెల్లడించారు- [illegible] మేముకూడా పోరాటాల్లు [illegible] భారత దేశ [illegible] యంలోమాత్రం [illegible] దుగదా [illegible] లు [illegible] లు, కాట్లు [illegible] ప్పటికి యీ ప్రపంచంలో ఇతరదేశాలూ- అవిఎటువంటిదేశాలైనాసరే- భయపడని నేళం [illegible]క్క భారతదేశమే అని నా విశ్వాసం" అని నెహ్రూ ప్రకటించగా హర్షధ్వానాలు మిన్నంటాయి-

అమెరికానుండి గాని రష్యానుండి గాని ఇండియాసాయం పొందుతున్నందుకు సిగ్గుపడవలసిన దేమీలేదు- యీ రెండుదేశాల నుండే కాదు మర్యాదాపూర్వకమయిన షరతులపై మనవిధానాలకు ఎట్టిభోక్యం లేకుండా ఏదేశం సాయంచేసినా మనం స్వీకరిస్తాం అని నెహ్రూతన ప్రసంగంలో అన్నారు-

పాకిస్తాన్ పరిస్థితిని బాగుచేయాలనిగాని మరే విధంగా గాని లోనిఅభిప్రాయం ఏమయినప్పటికీ పాకిస్తాన్‌కు అమెరికా ఇస్తున్న సైనిక సహాయం మాత్రం ఇండో- పాకిస్తాన్ సమస్యల పరిష్కారానికి ఆటంకం గానే తయారవుతున్నదని నెహ్రూ ప్రస్తావించారు.

మధ్యప్రాచ్యంలో మన నేమహాజ్యాల మధ్యనే సంభవిస్తున్న సంఘటనలు కూడా విచారం కలిగిస్తున్నాయని శ్రీ నెహ్రూ ఐక్యఅరబ్ రిపబ్లిక్- ఇరాక్ దేశాల పరిస్థితులను ప్రస్తావించి పేర్కొన్నారు- ఉభయదేశాలమధ్య అభిప్రాయభేదా లేర్పడడం దురదృష్టకరమేకాక అవాంఛనీయమనికూడా ఆయనఅన్నారు-

మధ్య ఆఫ్రికా వ్యవహారాలను పేర్కొని నెహ్రూ మన సానుభూతి వ్యాపాలాండు ప్రజలపట్ల కలదని ప్రకటించారు-అక్కడి భారతీయులు అక్కడిప్రజల న్యాయ పూర్వకమైన డిమాండ్లను బలపరచడం అవసరమని ఆయనతోరారు- ఆఫ్రికా ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా అక్కడి భారతీయులేమీచేయరాదన్ని ఆయన హెచ్చరించారు- ఈనాడు ఆఫ్రికా ఖండమంతా ఒకపెద్ద కొలిమిలాగా ఉందిన్నందు చూపుతో వ్యవహరించక పోతే మన్నుం [illegible] కల్లోలం ఏర్పడగలదు ఆఫ్రికాప్రజల స్వాతంత్ర్య వాంఛను అణగదొక్కడం ఇక ఏరాజ్యానికిగాని అసంభవం అని నాదృఢాభిప్రాయంఅని నెహ్రూ అన్నారు

టిబెట్ పరిస్థితినికూడా పేర్కొని అక్కడ క్లిష్టపరిస్థితి ఏర్పడిందనీ అంటే భారీఎత్తున హింసాచారాలు జరుగుతున్నాయనికాదు గాని కొంత అక్రమస్థితి లేకపోలేదనీ సాయుధ పోరాటం కాకపోయినా భావపోరాటం సాగుతున్నదనీనెహ్రూఅన్నారు

చర్చ సందర్భంగా కొందరు సభ్యులు భారతదేశ విదేశాంగ విధానం చాలర్లు రూబుళ్ళ మెరమెరమీద ఆధారపడి ఉందని ఆరోపించినందుకు శ్రీనెహ్రూ విచారం వెల్లడించారు- [illegible] మేముకూడా పోరాటాల్లు [illegible] భారత దేశ [illegible] యంలోమాత్రం [illegible] దుగదా [illegible] లు [illegible] లు, కాట్లు [illegible] ప్పటికి యీ ప్రపంచంలో ఇతరదేశాలూ- అవిఎటువంటిదేశాలైనాసరే- భయపడని నేళం [illegible]క్క భారతదేశమే అని నా విశ్వాసం" అని నెహ్రూ ప్రకటించగా హర్షధ్వానాలు మిన్నంటాయి-

అమెరికానుండి గాని రష్యానుండి గాని ఇండియాసాయం పొందుతున్నందుకు సిగ్గుపడవలసిన దేమీలేదు- యీ రెండుదేశాల నుండే కాదు మర్యాదాపూర్వకమయిన షరతులపై మనవిధానాలకు ఎట్టిభోక్యం లేకుండా ఏదేశం సాయంచేసినా మనం స్వీకరిస్తాం అని నెహ్రూతన ప్రసంగంలో అన్నారు-

పాకిస్తాన్ పరిస్థితిని బాగుచేయాలనిగాని మరే విధంగా గాని లోనిఅభిప్రాయం ఏమయినప్పటికీ పాకిస్తాన్‌కు అమెరికా ఇస్తున్న సైనిక సహాయం మాత్రం ఇండో- పాకిస్తాన్ సమస్యల పరిష్కారానికి ఆటంకం గానే తయారవుతున్నదని నెహ్రూ ప్రస్తావించారు.

మధ్యప్రాచ్యంలో మన నేమహాజ్యాల మధ్యనే సంభవిస్తున్న సంఘటనలు కూడా విచారం కలిగిస్తున్నాయని శ్రీ నెహ్రూ ఐక్యఅరబ్ రిపబ్లిక్- ఇరాక్ దేశాల పరిస్థితులను ప్రస్తావించి పేర్కొన్నారు- ఉభయదేశాలమధ్య అభిప్రాయభేదా లేర్పడడం దురదృష్టకరమేకాక అవాంఛనీయమనికూడా ఆయనఅన్నారు-

VIOLA
పరిమళ సుగంధ పానీయములు.
ఫుడ్‌కలర్స్, పండ్ల రసములు,
సిరప్స్
మరియు
మిశ్రమ పరిమళ ద్రవ్యములు.
మోడి & కంపెని
265, పిక్ నెస్ వీధి
బొంబాయి - 2

రేడియోద్వారాబడ్జెట్ సమర్పణ

కరాచీ, మార్చి 17

మే-జూన్ మధ్యమూడు నెలలకు పాకిస్తాన్ తాత్కాలిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రిషోయబ్ మార్చి 18న రేడియోద్వారా సమర్పిస్తారు

రాజ్యాంగం, జాతీయఅసెంబ్లీ రద్దయినందున వివిధంగా బడ్జెట్‌ను సమర్పించాలా అని ప్రభుత్వం కొన్నిరోజులుగా ఆలోచిస్తున్నది ముందు రేడియోలో ప్రకటించి తరువాత విలేఖరులగోష్ఠిలోవివరించాలని యిప్పుడు నిర్ణయించబడింది ఆర్థికసంవత్సరాన్ని ఏప్రిల్-మార్చినుండి జూలై-జూన్‌కు ప్రభుత్వం మార్చినందున తాత్కాలిక బడ్జెటు అవసరమైనది. కొన్ని కొత్తపన్నులు ప్రతిపాదించ బడుతాయట.

ఇరాక్‌కు నిరసన నోట్

కైరో, మార్చి 17

ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం గత రాత్రి కైరోలోని ఇరాక్ రాయబారిని పిలిపించి ఇరాక్ విమానాలు ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రాంతం మీదికి వచ్చి ఎగురుతూ ఆకాశ మండలాన్ని ఉల్లంఘిస్తున్నాయని ఒక నిరసన నోట్ అందజేసింది

ఇరాక్ విమానాలు ఇలా ఆకాశ మండలాన్ని ఉల్లంఘించివచ్చి నిరియా సరిహద్దులోని అరబ్ శకటంమీద బాంబులు జారివిందట ఇది సరిహద్దులో పల ఆరుమైళ్ళ దూరంలో జరిగిన సంఘటన

గుంటూరులో ఎయిర్ కండీషన్డ్ గిడ్డంగి

పొగాకు నిల్వకొరకు నిర్మించాలని వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 17

గుంటూరులో పొగాకు నిల్వకు ఒక ఎయిర్ కండిషన్డు గిడ్డంగిని నిర్మించాలని అఖిల భారత వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ నిర్ణయించినదని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు శాసనసభలోప్రకటించారు-

శ్రీ జి నారాయణరెడ్డి (వగడగోట) య్యగారలిచ్చిన నోటీసుపై మంత్రి ఒక ప్రకటనచేస్తూ పొగాకు ధరలు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉండటంవలన ధరల్ని నిర్ణయించడం కష్టమన్నారు

వేర్‌హౌసింగ్ మహాసభ

గిడ్డంగి రసీదులకు [illegible]న్సులిచ్చే కార్యక్రమాన్ని సులభతరం చేయాలని నేడెక్కడ రెండు రోజుల సమావేశాన్ని ముగింపజేసిన వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ మహాసభ కోరింది

అధ్యక్షుడు శ్రీ బి- బి- ఘోష్, ఎల్-జి రాజ్వేడె, బి వెంకటప్పయ్య, బి పి పటేల్, ఎం-ఆర్ శర్మ ప్రభృతులు నేడు ప్రసంగించారు

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ గిడ్డంగులు యీదేశంలో భవిష్యత్ పథకాలలో ప్రముఖపాత్రను వహిస్తాయన్నారు ఏదో ధరకు త్వరగా ధాన్యాన్ని అమ్మాలనుకొనే రైతులకు గిడ్డంగులు తోడ్పడగలవనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. నాగపూర్ కాంగ్రెసు తీర్మానాల దృష్ట్యాకూడ వేర్‌హౌస్‌ల ప్రాముఖ్యం ఎక్కువైన దన్నారు. ప్రతి గ్రామంలో సర్వీసు సహకార సంఘాల ఏర్పాటుతో గిడ్డంగులు ముఖ్యపాత్రను వహిస్తాయి

సహకారంకొత్త నినాదం కాదన్నారు అయితే యింతవరకూ జరిగిన పని సముద్రంలో ఒక చుక్క వంటిదన్నారు. గిడ్డంగుల కార్పొరేషన్ ప్రారంభించిన ఏ పథకాన్నయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టగలదన్నారు

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొని ముఖ్య మంత్రి నేడే ఢిల్లీనుండి తిరిగివచ్చారు

పాకిస్తాన్‌లో అమెరికా మిసైల్ స్థావరాలు లేవు

అమెరికా రాయబారి స్పష్టపర్చినట్లు ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 16

పాకిస్తాన్‌లో అమెరికా మిసైల్ స్థావరాలేమీ లేవని గట్టిగావక్కాణించి తెలుపడానికి అమెరికారాయభారి త్వం తన కధికార మిచ్చినట్లు ఇండియాలోని అమెరికారాయబారి విదేశాంగ వ్యవహారాల శాఖకు ఒకలేఖ వ్రాశాడని నేడు లోకసభలో శ్రీ పాణిగ్రాహి ప్రశ్నకు లిఖితపూర్వకంగా ప్రధాని నెహ్రూ జవాబిచ్చారు

కరాచీవద్దఒకటి,వాయవ్యసరిహద్దు రాష్ట్రంసమీపంలో మరొకటి, యింకొకటి బహుశా పంజాబ్‌లో—మొత్తం మూడు అమెరికా మిసైల్ స్థావరాలు పాకిస్తాన్‌లో ఉన్నట్లు లండన్ పత్రిక "సన్‌డే టైమ్స్" ప్రచురించిన ఒకచిత్రపటాన్ని గురించి శ్రీ పాణిగ్రాహి ప్రశ్నించారు ఈస్థావరాలు శాశ్వతంగా అనతిదూరంగా ఇండియా సరిహద్దులలోనే ఉన్నవిషయం ఆయనప్రస్తావించారు

పాకిస్తాన్‌లో ఉన్నవి మిసైల్ స్థావరాలు కావనీ పాకిస్తాన్‌లోని అమెరికా కమ్యూనికేషన్‌ల కేంద్రాలనీ అమెరికా రాయబారి వ్రాసిన లేఖను ప్రధానినెహ్రూలోకసభలోచదివారు

హోమర్ పెల్డు-కాశ్మీర్

అగ్నేయాశియా పర్యటన సందర్భముగా తాను కాశ్మీర్ వెళ్లడానికి, కాశ్మీర్ సమస్యకూ ఏమీ సంబంధము లేదని భారతప్రభుత్వానికి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి హామర్షెల్డు తెలియజేసినట్లు విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ చెప్పారు హామర్ షెల్డు తన అధికార హోదాలోనే యీ పర్యటన సాగిస్తున్నట్లామె అన్నారు

ఇరాక్ ఐక్యఅరబ్ రిపబ్లిక్ విభేదాలు

సామ్రాజ్యవాదశక్తులకు లాభకారిగా పరిణమించ నివ్వరాదని క్రుశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, మార్చి 17

రష్యా ఇరాక్‌లు ఆర్థిక సాంకేతిక సహాయ ఒప్పందాన్ని చేసుకొన్నవి.

క్రెమ్లిన్ భవనంలో సోవియటు ప్రభుత్వం ఈ సందర్భంగా ఇరాక్ ప్రతినిధి వర్గానికి సన్మానం చేసినది.

ఈ సందర్భంగా సోవియటుప్రధాని క్రుశ్చేవ్ ప్రసంగిస్తూ గత జులైలో ఇరాక్‌లో జరిగిన విప్లవాన్ని అన్ని అభ్యుదయ శక్తులు బలపరచాయని ఈ విప్లవం విజయవంతమైన తర్వాత ఇరాక్ మరియు ఐక్యఅరబ్ రిపబ్లికు సంబంధాలు అభివృద్ధి చెందుటకు మారుగా చెడిపోతుండటం విచారకరమని అన్నారు

ఇంకా క్రుశ్చేవ్ తమ ప్రసంగంలో మధ్యప్రాచ్య-పరిస్థితిని సమీక్షించారు

క్రుశ్చేవ్ తాము ఈ ఒప్పందాన్ని అనుసరించి ఇరాకుకు కోట్ల రూబుల్సు అప్పు ఇవ్వనున్నటులను ఇరాకులో వివిధ పరిశ్రమల స్థాపనకు సాంకేతిక సహాయాన్ని ఇవ్వనున్నటులను తెలిపారు ఇరాకుకు ఇచ్చే అప్పుపై నూటికి రెండున్నర వడ్డీతీసుకొనబడగలదు ఇరాకు యునైటెడ్ అరబ్ రిపబ్లికులు తమ వివాదాల పరిష్కరించుకొని సామ్రాజ్యవాదులు ఈ విభేదాలు తమకు అనుకూలంగా ఉపయోగించుకొనకుండాచూడాలని క్రుశ్చేవ్ అభిప్రాయ పడినారు నాసర్ ఇరాకును ఐక్యఅరబ్ రిపబ్లికులో కలుపుకొనదలుస్తున్నాడని అన్నారు వలస పరిపాలననుండి విముక్తిపొందిన ఇరాక్ తదితర దేశాలకు సోవియటు యూనియన్ తనశక్తి నిబట్టి ఆర్థిక సాంకేతిక సహాయాన్ని ఇవ్వగలదన్నారు

లక్నో, మార్చి 17

ఉత్తర ప్రదేశ్ శాసనసభలోని సోషలిస్టు పక్షనాయకుడు శ్రీ రాజనారాయణను ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ ప్రతిపాదనపై సభ ఏప్రిల్ 30 వరకూ వాయిదావేసింది. 138-88 ఓట్లతో యీప్రతిపాదన ఆమోదించబడింది-

ఏడు శతాబ్దాలనాటి శవం

మాస్కో, మార్చి 17

ఇప్పుడు మానె గనులకు ప్రఖ్యాతిని పొందిన చిన్‌ఘాయ్ కాష్ట్రంలోని ట్యాయ్‌డ్ ప్రాంతానికి సంబంధించిన చరిత్ర గ్రంథాలేమీ కనబడవు. ప్రాచీన కాలంలో ఆప్రాంతంలో ప్రజలెవరూ నివసించేవారుకారని భావించబడుతూ ఉండేది [illegible] బయటపడిన కొన్ని పురావస్తువులు ఈప్రాంతానికి సంబంధించిన చరిత్రపైన వెలుగును ప్రసరింపజేస్తున్నాయి.

ట్యాయ్‌డమ్‌లో ఈ మధ్య ఒక యోధుని శవం బయటపడింది అది యువాన్ రాజవంశీయులకాలంనాటిదని (క్రీ॥శ॥ 1280-1368) భావింపబడుతున్నది. ఒక మట్టి దిబ్బను త్రవ్వుతుండగా యీ శవం బయటపడింది. అదియేమాత్రము చెక్కుచెదరకుండా ఉన్నది- ఒక ఉన్ని దుప్పటిలో చుట్టబడిఉన్నది. మెడదగ్గర ఒక గాయం ఆగాయంలో నెత్తురు మరకలుగల ఒక సిల్కు గుడ్డ ఉన్నాయి- శవంచుట్టూ ఒక గుఱ్ఱపు తోక, జీను, బిల్లు ఉన్నాయి. శవం మీదఉన్న దుస్తులనుబట్టిఅతడు మంగోలియన్ యుద్ధయోధుడై ఉంటాడని భావింపబడుతున్నది.

వివిధ రాష్ట్రాలలో బేసిక్ పాఠశాలలు

న్యూఢిల్లీ, మార్చి 17

లోకసభలో శ్రీ రామ్‌కిషన్ గుప్తా అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం చెబుతూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్- శ్రీమాలి 1958-59వ సంవత్సరంలో వివిధ రాష్ట్రాలలో ప్రారంభింపబడిన బేసిక్ పాఠశాలలను గురించి బేసిక్ పాఠశాలలుగా మార్చిన ప్రాథమిక పాఠశాలలను గురించి వివరాలు తెలిపి కింది ప్రకటన చేశారు

	ప్రారంభించిన బేసిక్ పాఠశాలల సంఖ్య	బేసిక్ పాఠశాలలుగా మార్చబడిన ప్రాథమిక పాఠశాలల సంఖ్య.
ఆంధ్రప్రదేశ్.	48	802
అస్సాం		
బీహార్	1,199	385
బొంబాయి		
జమ్మూ కాశ్మీరు	840	
కేరళ		
మద్రాసు		
మధ్యప్రదేశ్		
మైసూరు	400	400
ఒరిస్సా		
పంజాబు		
రాజస్థాన్		500
ఉత్తర ప్రదేశ్	1,250	
పశ్చిమ బెంగాలు		
ఢిల్లీ		20
హిమాచల్ ప్రదేశ్	40	50
మణిపూర్	55	27
పుదుచ్చేరి	1	
త్రిపురా		
అండమాన్ నికోబార్ దీవులు	5	8

హరిజనుల ఆర్థిక పరిస్థితుల అభివృద్ధి

మరింత మొత్తాన్ని ఖర్చు చేయాలని శాసన సభలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 17

రాష్ట్ర శాసనసభ నేడు పెడ్యూలు కులాలు, క్రైస్తవ తదితర వెనుకబడిన తరగతుల స్త్రీల సంక్షేమం డిమాండ్లపై తిరిగి చర్చను ప్రారంభించినప్పుడు హరిజన సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపును హెచ్చించాలని పలువురు సభ్యులు కోరారు

హరిజనులకు వ్యవసాయభూములు యిండ్లస్థలాల కేటాయింపును త్వరితంగా ముగించాలని లేదా త్రినిలారకు అధమం రు 1 కోటిని కేటాయించాలనీ కొందరు సూచించారు మొత్తం మీద హరిజనుల ఆర్థికస్థాయిని పెంపొందించాలని పలువురు అభ్యర్థించారు అస్పృశ్యతానివారణకు కూడ యిదేమార్గమన్నారు.

హరిజనవాడల్ని ఊరు బయట ఏర్పాటుచేయడానికి చాలమంది వ్యతిరేకించారు అట్టి ప్రత్యేకత అస్పృశ్యతను స్థిరంగా ఉంచుతుందన్నారు

ప్రస్తుతం వెనుకబడిన తరగతులకు యిస్తున్న సౌలభ్యాలను ఉపసంహరించుకొంటే చాలమంది క్రైస్తవ మతాన్ని వరించవచ్చునని చాలమంది సభ్యులు పేర్కొన్నారు. క్రైస్తవ మిషనరీలు, ముస్లిలు ఆర్థిక ఆశలు పెట్టి లోగడచాల మంది హరిజనుల్ని ఆకర్షించారని వారు పేర్కొన్నారు మంత్రులు, అధికారులు, ఆ ప్రాంత ప్రముఖులు పాల్గొంటే నేగాని కమ్యూనిటీ విందులు అస్పృశ్యతను నివారించలేవన్నారు- ఈ విందులకు ప్రభుత్వం కేటాయించిన డబ్బు సద్వినియోగం కావడం లేదని కొందరన్నారు.

నిన్న విద్యాసంఘ సంక్షేమ మంత్రి శ్రీ పట్టాభిరామారావు ప్రతిపాదించిన యీ డిమాండ్లపై నేడు తిరిగి చర్చ జరిగినప్పుడు శ్రీమతి చోడగం అమ్మన్న రాజా ప్రతిజిల్లా కేంద్రంలో అధమం ఒకటి చొప్పున అయినా పతితస్త్రీల రక్షణాలయాల్ని తెరవాలన్నారు అన్ని జిల్లాలలో స్త్రీ సంక్షేమ సంఘాలు ఏర్పడాలి స్త్రీలు వ్యభిచారానికి దిగగానే చెడిపోకముందే వారిని కాపాడాలన్నారు.

తన పదవిలోఉన్న అవకాశాన్ని వినియోగించుకొని మంత్రి సభ్యులడిగిన సమాచారాన్ని యివ్వకుండానే చర్చకు జవాబిస్తారని ఆమె ఫిర్యాదు చేశారు

స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు అలా అనరాదనీ, మంత్రి అన్ని అంశాలకూ జవాబిస్తారనీ అన్నారు-

శ్రీ శాంతప్ప (కాం) అస్పృశ్యతా నివారణకు గట్టి చర్యల్ని గైకొనాలన్నారు-

శ్రీమతి అరుట్ల కమలాదేవి (కమ్యూనిస్టు) స్త్రీల సంక్షేమానికి ప్రభుత్వం తగినన్ని చర్యలు గైకొనడం లేదన్నారు ప్రాజక్టు ఆఫీసర్ పదవి అనవసరమన్నారు. గ్రామాలలో మిడ్ వైఫ్‌లకు సౌకర్యాలను ఎక్కువచేసి వారికి అన్ని పరికరాలనూ యివ్వాలన్నారు

శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి(కాం) క్రైస్తవులుగా మారిన హరిజనులకు సౌకర్యాలు కూడవన్నారు మిషనరీలు హరిజన సేవాపోయం చేస్తున్నవి.

హరిజన సంక్షేమనిధి సద్వినియోగం కావడం లేదు

శ్రీమతి వాణి రమణరావు (కాం) ఏజన్సీ ప్రాంతంలో ఒక్క ప్రాథమిక పాఠశాలకూడ లేదన్నారు, ఏజన్సీ ప్రాంతంలో ఉద్యోగాలకు ఏజన్సీ ప్రజల్నే నియమించాలన్నారు

శ్రీ కొత్తపల్లి పున్నయ్య (డెమో) అస్పృశ్యతా నివారణకు ఒక శాసనం చేసి ఊరుకోంటే సరిపోదన్నారు ఈ విషయమై ప్రజలదృక్పథం మారేటట్లు తగుచర్యల్ని గైకొనాలి [illegible]

తెలంగాణప్రాంతీయ కమిటీ కృషి

అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 17

తెలంగాణ ప్రాంతీయకమిటీ ప్రశాంతంగా పనిచేసి గత సంవత్సర కాలంలోనూ ఉపయుక్తమైన పరిచేసిందని కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతారెడ్డి నేడు విలేఖరులకు చెప్పారు

రాష్ట్రపతి ఉత్తర్వుతో ఏర్పాటు చేయబడిన యీ ప్రాంతీయ కమిటి తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించడానికి ఉద్దేశించబడింది. దీనిలో తెలంగాణమండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నుకోబడిన వారంతా సభ్యులు

కమిటీ సూచనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా గౌరవించినదని ఆయనన్నారు

గతజూన్‌లో ప్రారంభమైన యీ కమిటీ మొత్తం 16 రోజులలో 8 సమావేశాలు జరిపింది అది రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసూచనలు చేసింది అందు చాలభాగం ఆమోదించబడినవి మిగిలినవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి

కమిటీముందుకు 28 తీర్మానాలు రాగా 14 కు ప్రతిపాదించే అవకాశం యివ్వబడింది అందు 9 ఆమోదించబడినవి, మూడు ఉపసంహరించుకోబడినవి ఒకటి తోసివేయబడింది

తెలంగాణ వెనుకబడి ఉన్నందున యిక్కడ ప్రణాళిక అంచనాలన్నీ పూర్తిఅయ్యేటట్లు, అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తిగా అమలుజరిగేటట్లు కమిటి శ్రద్ధతీసుకొంటున్నదని శ్రీ అచ్యుతారెడ్డి అన్నారు-

ప్రాంతీయ కమిటి ఉపయోగకరంగా ఉన్నదానని ప్రశంసించగా అవునని ఆయనన్నారు. [illegible]

ప్రాంతీయ కమిటి పంజాబ్‌లో మాత్రమే ఉన్నది

తెలంగాణలో ఏటా 400 కొత్త ప్రాథమిక పాఠశాలల్ని తెరవాలనీ, 5000 మంది ప్రాథమికోపాధ్యాయులకు శిక్షణ యివ్వడానికి సౌకర్యాలు కల్పించబడాలనీ ప్రాంతీయ కమిటీ సిఫార్సుచేసింది వృత్తి కళాశాలలలో ప్రవేశానికి ఇంటర్వ్యూ పద్ధతికూడదనీ, పాఠశాలలలో ప్రవేశానికి వేరే పరీక్ష అనవసరమనీ టి. సి చాలుననీ కూడ కమిటి నిర్ణయించినది.

తెలంగాణలో సహకార సంఘాలు మరింత ప్రజాస్వామ్య పథంలో ఉన్నవన్నారు.

డా॥ చెన్నారెడ్డి అధ్యక్షుడుగాగల ప్లానింగ్ ఉపసంఘం తెలంగాణకు తగు ప్రణాళికల్ని రూపొందించడానికి చాల శ్రమపడిందన్నారు [పి-టి-ఐ]

వెయ్యి కోట్ల డాలర్లు ఖర్చుచేస్తే ప్రపంచంలో దారిద్ర్యం నశిస్తుంది

--చాగ్లా అభిప్రాయం

బోస్టన్, మార్చి 17

అమెరికాలోని భారతరాయబారి శ్రీ ఎం. సి ఛాగ్లా బాస్టన్ విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ అమెరికా సౌభాగ్యానికి ఉద్యమించాలనీ వెయ్యికోట్ల డాలర్లను ఖర్చుచేస్తే ప్రపంచంలో దారిద్ర్యాన్ని నిర్మూలించవచ్చునని అన్నారు-

దారిద్ర్యం కమ్యూనిజానికంటె [illegible] అయినన్నారు

వంగూరు గ్రామంలో వంద ఇండ్లు దగ్ధం

ఏలూరువద్ద ఈ యేడాదికి ప్రథమ అగ్నిప్రమాద సంఘటన

ఏలూరు, మార్చి 17

ఏలూరుకు ఐదుమైళ్ళ దూరంలో గల వంగూరు గ్రామంలో శనివారం సాయింత్రం అగ్ని ప్రమాదం సంభవించి కొన్ని పెంకుటిళ్ళతోపాటు వంద గృహాలు దగ్ధమై పోయాయి, 800 మంది నిరాశ్రయులయ్యారు

ఈ యేడాది ఇంకా వేసంగి ప్రారంభం అయీకాకముసుపే చేరిన ప్రథమ అగ్నిప్రమాద వార్త ఇదే

ఈ అగ్నిప్రమాదంలో రెండుజతల మంచి గిత్తలు, రెండు దూడలు మాడి చనిపోయాయి ఇద్దరు వ్యక్తులకు గూడా గాయాలు సంభవించాయి

ఏలూరునుండి అగ్నినిర్వాపక దళాలు వెళ్ళి మంటలార్పాయి

రెవెన్యూ ఆఫీసరు, తహశీల్‌దారు ప్రమాదస్థలానికివెళ్ళి తక్షణ సహాయం ఏర్పాటు చేశారు ఒక వారంపాటు అగ్నిప్రమాద బాధితులకు ఆహారధాన్యాలివ్వబడుతాయి కలెక్టరు కూడా వెళ్ళిచూసి రెడ్‌క్రాస్‌నిధుల నుండి కొంతధనం మంజూరుచేశారు

కె. సి. కాలువకు మార్చి 31వరకూ నీటిసరఫరా

మంత్రి శ్రీ జె వి ప్రకటన

హైదరాబాద్, మార్చి 17

కడప-కర్నూలు జిల్లాలకు మార్చి 31వ తేదీవరకూ నీటిసరఫరాను పొడిగించి 8 వేల ఎకరాలభూమిలోపంటను రక్షించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని నేడు రాష్ట్రశాసనసభలో ఇరిగేషన్ మంత్రి శ్రీ జె వి నర్సింగరావు ప్రకటించారు

ఈకాల్వకింద రెండోపంట నేడ్యాసగాను 84వమైలువరకూ నీటిని విడువగలమనీ,ఈసౌకర్యంమార్చి 31కి మించి కల్గించలేమనీ మంత్రిఅన్నారు

శ్రీ అయ్యపురెడ్డి, శ్రీ లింగం యిచ్చిన నోటీసుపై మంత్రి ఒకప్రకటనచేస్తూ యీవిషయమై రైతులతో చర్చించి యీనిర్ణయాన్ని గైకొన్నామని మంత్రిఅన్నారు

ముర్షిదాబాద్ సరిహద్దు రక్షణ

సైనిక సహాయానికై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ విజ్ఞప్తి

కలకత్తా, మార్చి 17

పాకిస్తాన్‌లో గల ముర్షీదాబాద్ సరిహద్దు తక్షణకు సైనికసహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వము కోరినదని నేడు బెంగాల్ శాసనసభలో ముఖ్యమంత్రి డాక్టర్ బి సి. రాయ్ ప్రకటించారు. రోజూ ముర్షిదాబాద్ సరిహద్దునుండి ఆందోళన కరమైన వార్తలు వస్తున్నవని ఆయనన్నారు

కేరళలో రివెన్యూబోర్డు రద్దు

పరిపాలనా సంస్కరణల కమిటీ సిఫార్సు ప్రకారం ప్రభుత్వయోచన

త్రివేండ్రం, మార్చి 17

పరిపాలనా సంస్కరణల కమిటి సిఫార్సులననుసరించి రివెన్యూబోర్డును రద్దుచేయడానికి కేరళ ప్రభుత్వం అలపెడ్డ [illegible] నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రకటించారు-

బెంగాల్-రైల్వేల మధ్య మళ్ళీ వైరం

హైదరాబాద్, మార్చి 17

బెంగాల్ మరియు రైల్వేలబట్టి మధ్య [illegible] రకగొలుకాలేదు- ఇలా ప్రదర్శనకావడం యిది రెండోసారి.

FOR FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC
DRY-CLEANERS

అణురంగంలో పురోగమనం

గణనీయమైనదని ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 16

అణురంగంలో భారతదేశం సాధించినది గణనీయమైనదనీ భవిష్యత్తులో మరింత జరగగలదని అది సూచిస్తున్నదనీ ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో అన్నారు.

అణుశక్తి డిమాండ్లపై జరిగిన చర్చ అనంతరం ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ యీ విషయంలో పురోగమించిన ఐదారు దేశాల్ని మినహాయిస్తే ఇండియా కృషి మరే దేశానికీ తీసిపోదన్నారు

ఇండియా— కెనడా రియాక్టర్ పూర్తిగా పని ప్రారంభించినప్పుడు ఇండియా ప్రపంచంలో ఎక్కువ ఐసోటోప్స్‌ను ఉత్పత్తి చేసే దేశం కాగలదని నెహ్రూ అన్నారు

ఇంజనీరింగు వైద్య కళాశాలల్లో ప్రవేశం

న్యూఢిల్లీ, మార్చి 17

రాజకీయ ప్రాబల్యానికీ, ఇతర ఒత్తిళ్ళకూలోనై ఇంజనీరింగు, వైద్య కళాశాలల్లో, అనర్హులకు ప్రవేశమివ్వడం దేశానికి హానికరమని యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను అధ్యక్షుడు 1958 డిసెంబరు 26 న చేసిన హెచ్చరికను ప్రభుత్వం గమనించిందా? అని రాజ్యసభలో శ్రీ జుగల్‌కిశోర్ అడిగిన ప్రశ్నకు విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి అవునని జవాబిచ్చారు. ఇంజనీరింగు కాలేజీలకు సంబంధించినంతవరకు ప్రభుత్వం ప్రస్తుత [illegible] కొనసాగిస్తోందనీ కేంద్ర ప్రభు[illegible] వైద్య కళాశాలల్లో ప్రవేశానికి షెడ్యూల్డు [illegible] తరగతులకు [illegible] మిగతా [illegible] గుమ్మడి యస్ రం కర్తీ చేయగల్గారు

సాగర్ 13 గురి అరెస్టు

[illegible] విధానానికి నిరసనగా [illegible]

[illegible] మార్చి 17

ప్రభుత్వ భూపంపక విధానానికి విరసనగా జరిగిన సత్యాగ్రహంలో పోర్టబ్ పోలీసు 109గురిని అరెస్టు చేసినది

అరెస్టుచే యబడిన వారిలో జిల్లా కిసాన్ సభ ఉపాధ్యక్షులు శ్రీ వాధ్ వార్డోలిగూడా కలరు అరెస్టుచేయబడినవారంతా పోలీస్ కస్టడీలోఉంచబడినారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తి పంపకం

న్యూఢిల్లీ మార్చి 17

1957-58లో ఆహారధాన్యాల ఉత్పత్తిలో 67లక్షల టన్నుల కొరత ఏర్పడిందనీ, విదేశాలనుంచి ఆహారధాన్యాలను అంతమేరకు దిగుమతిచేసి లోటును తీర్చడం సాధ్యం కాలేదనీ, 1958 లో రు 120 కోట్ల విలువగల 517 లక్షల టన్నులను మాత్రం దిగుమతి చేయడం అయిందనీ, ఈదిగుమతిచేసిన ఆహార ధాన్యాలను పంపకంచేయడం, ఆహార మందకాల ఏర్పాటు ధరల కంట్రోలువంటి కొన్ని నిర్బంధాలను విధించడంద్వారా ప్రభుత్వం సాధ్యమైనంతవరకు పరిస్థితిని సర్దుబాటు చేయడానికే ప్రయత్నించిందనీ, ఆహార వ్యవసాయమంత్రి లోక్‌సభలో శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.



జాంచి ఆఫీస్
35560, కింగ్స్‌వే, సికింద్రాబాద్

[illegible] సం॥ ఫాల్గుణ శు॥ అష్టమి ఉ 9-27 అర్ధరా॥ 6-38 ప 12-18 మొ॥ 2 36 వరకు శాలివాహన శకము 27-12-1880 1959 మార్చి 18 బుధవారము

నేటి విజ్ఞానం

"నేటి విజ్ఞానం అణుశక్తి వంకు వచ్చి కళ్యాణము చేకూర్చడానికి బదులుగా ప్రళయాన్ని తెచ్చి పెడుతున్నది. కాబట్టి విజ్ఞానానికి అహింసను జోడించడం అవసరం. కేంద్ర ప్రభుత్వాల అధికారాలను తగ్గించాలి,- దండనాశక్తిని తొలగించాలి."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 మార్చి 18

బుధవారము

ఉద్యోగులు- రాజకీయాలు

ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయమువారు జిల్లా విస్తరణ కేంద్ర అధికారుల శిక్షణ శిబిరము నొకదానిని హైదరాబాదులో నిర్వహించుచున్నారు. ఇదే శిక్షణ శిబిరము యొక్క మూడవ సమావేశము. దీనిలో అస్సాం; రాజస్థాన్, మణిపూర్, ఆంధ్రప్రదేశ్ ల నుండి వచ్చిన అరువదియేడు మంది అభ్యర్థులు పారిశ్రామిక సమస్యలనుగూర్చి శిక్షణ పొందుచున్నారు. ఈ శిక్షణ శిబిరముయొక్క మూడవ సమావేశమును ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు ప్రారంభించియున్నారు.

తమ ప్రారంభోపన్యాసములో శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు ఉద్యోగులు రాజకీయాల నుండి దూరముగా నుండవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పియున్నారు. బాధ్యత గల మంత్రివర్యులు యీ మాటలు చెప్పుట గమనించదగిన విశేషము. జిల్లాకు విస్తరణ కేంద్ర అధికారులు స్వీయ కర్తవ్య నిర్వహణమీదనే తమ దృష్టిని కేంద్రీకరించవలెననియు, గ్రామరాజకీయాలలో ప్రవేశించరాదనియు ఆర్థిక మంత్రిగారు హెచ్చరించియున్నారు. ఈ హెచ్చరిక మిక్కిలి సమంజసమైనది. ఈ సందర్భమున ఒక సత్యమును గుర్తించవలసియుండును. గ్రామరాజకీయాల, మురాతత్వాలు, పార్టీకక్షులు వేరనియు, గ్రామ సమస్యలు మరియు గ్రామప్రజల సమష్టి అభ్యుదయమునకు సంబంధించిన వ్యవహారాలు వేరనియు మనము గ్రహించవలసియుండును ఇట్లు గ్రహించినప్పుడు గ్రామాభ్యుదయమునకు ప్రాతిపదికయైన వ్యవహారాలపట్ల ఉద్యోగులు నిమగ్నులైన శ్రద్ధను వహించవలసి యుండుననియు, సామాన్యము వేరు. ఉద్యోగబృందము వేరు అని భావించి, తమ దొక ప్రత్యేక తరగతి యనుకున్న స్తత్వమును ఉద్యోగులు పెంపొందించుకొని, - నన్నుముట్టుకోవద్దను పద్ధతిలో వ్యవహరించుట సరియైన పద్ధతి కాజాలదని స్పష్టమగుచున్నది.

గ్రామ రాజకీయాలనుండి గుండములో పడి, ముకాలలో, కక్షులలో జిక్కుకొని, తమ కర్తవ్యమును విస్మరించి, పార్టీ తత్వాలతో, గ్రూపు తత్వాలతో వ్యవహరించు ఉద్యోగుల వలన చాల నష్టము కలుగగలదు అదేవిధముగా ప్రజా సామాన్యము, వారి సమస్యలు, వారి శ్రేయస్సు గమనించక, ఒక యంత్రము వలె పనిజేయు ఉద్యోగుల వలన తగిన ప్రయోజనము కలుగజాలదు కావున యీ రెండు విషయాలను గూర్చి ఉద్యోగులు తగిన జాగ్రత్త వహించి, తమ బాధ్యతలను నెరవేర్చవలసియుండును

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి గారు జిల్లాకు విస్తరణ కేంద్రాల ఉద్యోగులకు చేసిన హెచ్చరిక ప్రభుత్వోద్యోగులందరికి నివర్తించుచున్నది ముఖ్యముగా మంత్రులు యీ విషయమై సక్రమమైనపద్ధతిలోవ్యవహరించవలసియుండును. మంత్రులైన వారు తమ రాజకీయాలు, గ్రూపులు మొదలైన విభేదాలు ప్రభుత్వోద్యోగ రంగములో ప్రవేశించకుండునట్లుగా గట్టి శ్రద్ధను వహించవలసియుండును. ప్రభుత్వోద్యోగుల తజాదిలాలు, ప్రమోషన్లు మొదలైన వ్యవహారాలలో నియమావళి ప్రకారము వ్యవహరించవలసియుండును. శాసన సభ్యులు మొదలైనవారి ఒత్తిడులకు, ప్రభావాలకు, వైరములకు ఇందులో ప్రవేశము గలుగుట భావ్యము కాజాలదు. ప్రభుత్వోద్యోగ వ్యవస్థలో పార్టీ తత్వాలు, రాజకీయ విభేదాలు ప్రవేశించినచో, దేశానికి అపారమయిన అనర్థకము, హాని కలుగగలవు. ఈ విషయమై మనము ఉత్తమ సాంప్రదాయాలను నెలకొల్పి, దేశాభ్యుదయమునకు అనుగుణమైన విధానాలను అవలంబించవలసియుండును శైశవ దశలోనున్న మన ప్రజాస్వామ్యము చక్కగా వర్ధిల్లుటకు ఇది మిక్కిలి అవసరము.

కేశవరావు స్వర్ణపతక విజేతలు



పై ఇరువురు 1957 మరియు 1958 హిందీ ప్రథమభాష పరీక్షలో ప్రథమముగా ఉత్తీర్ణులై శ్రీ కేశవరావు స్వర్ణపతకమును బహుమానము పొందిరి- కేశవ స్మారక బహు ప్రయోజన విద్యాలయ వార్షికోత్సవ సందర్భమున గౌ॥ శ్రీ భీమసేన్ సచార్ (ఆంధ్రప్రదేశ్ గవర్నరు) గారు పై స్వర్ణపతకములను వీరికి బహూకరించిరి-

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

పింఛనుదార్లకు తాత్కాలిక హెచ్చింపు, ప్రణాళికలో రోడ్లు, గృహనిర్మాణాలకు ధనం

హైదరాబాద్, మార్చి 17

న్యూఢిల్లీలో ఉండి కేంద్ర ప్రభుత్వానికి అనుబంధించిన పరిగణన పొందిన విశేషములకు మంజూరు చేయబడిన కన్సెషనల్ మైలేజి కాపన్లు పద్ధతి ఆంధ్రప్రదేశ్‌తోపాటు కొన్ని రాష్ట్రాలకు కూడా విస్తరించబడిందనీ యీ పద్ధతి 1958 అక్టోబరు 1 నుండి రాష్ట్రములో అమల్లోకి వచ్చిందనీ నేడు రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రశ్నకు జవాబిచ్చారు కన్సెషన్లను రాష్ట్రశాసనసభ్యులకు కూడా ఇవ్వాలన్న ఉద్దేశం రైల్వేబోర్డుకు లేదని కూడా ఆయన పేర్కొన్నారు-

1941 జనాభా లెక్కల్లో కొండజాతి ప్రజలను గురించిన వివరాలు ప్రత్యేకంగా తేల్చబడలేదనీ 1951 జనాభా లెక్కల్లో ఆంధ్రప్రదేశ్ ఏజన్సీ ప్రాంతంలోని కొండజాతి ప్రజలు 802131 ఉన్నట్లు తేలిందనీ తెలంగాణలో అయితే ఏజన్సీ ప్రాంతాల్లోను ఇతరత్రాను విడివిడిగా యీ లెక్కలు తేలలేదనీ కాని మొత్తంమీద 257581 లు ఉంటారని లెక్కఉందనీ శ్రీమతి పి-వాణీరమణారావు ప్రశ్నకుఆయన జవాబిచ్చారు-

సెంట్రల్ సెక్రెటేరియటు లైబ్రరీ అభివృద్ధికోసం డా॥ ఎస్-ఆర్ - రంగనాథన్ సిఫార్సుల్ని అమలు జరుపడం కొరకు కొంత నాన్ గెజిటెడ్ ఉద్యోగులతోపాటు ప్రత్యేక లైబ్రేరియన్ పదవిని వెనుటి హైదరాబాద్ ప్రభుత్వం మంజూరు చేసిందని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు శ్రీ పి- రాజగోపాల నాయుడుకు జవాబిస్తూ అన్నారు- ఆ పదవిలో ఉన్న శ్రీ ఉజ్జంబర్ అనునాతడు అక్టోబరు 31 [1958] వరకు ఉండి రాష్ట్రాల పునర్నిర్మాణం తర్వాత బొంబాయి రాష్ట్రానికి పంపబడ్డారు- ఈ లైబ్రరీకి పుస్తకాలు గ్రంథాలు కొనడానికి రు 7500 58-59లో బడ్జెటులో కేటాయించబడింది- ఇందులో రు 9500 మాత్రం ఖర్చుచేయబడింది అని శ్రీ పట్టాభి రామారావు చెప్పారు-

అనంతపురం జిల్లా రాయదుర్గు టౌన్‌లో మంచినీటి సప్లయికై 1955 ఏప్రిల్‌లో రాయదుర్గు పంచాయత్ కమిటీ ఒక పథకాన్ని సమర్పించిందనీ యీస్కీంఖర్చు రు7 8లక్షలనీ స్కీంపరిశోధనఖర్చులు 1955మేలోనూ 1956 అక్టోబరులోను ప్రభుత్వానికి రెండు పర్యాయాలు చెల్లించబడ్డాయనీ మంత్రి శ్రీ సంజీవయ్యకుబదులు రివెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు జవాబిచ్చారు-

హైదరాబాద్ పంచాయత్ చట్టం ప్రకారం వరంగల్లు జిల్లాలో 88పంచాయతులకు 55-56లో ఎన్నికలు జరిగాయనీ అదేవ్యవధిలో 49 గ్రామాల్లో ఎన్నికలు జరిగి పంచాయత్ బోర్డులు ఏర్పాటయ్యాయనీ హైదరాబాద్ గ్రామపంచాయత్ చట్టం [1956] ప్రకారం వరంగల్ జిల్లాలో ఏమీ పంచాయతులు ఏర్పాటుకాలేదుగాని నల్గొండ జిల్లాలో75పంచాయతులేర్పాటయ్యాయనీ శ్రీ ఎస్-వి-కె-ప్రసాద్ ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు-

ప్లానింగ్ మంత్రికి బదులుగా ఆర్థిక మంత్రి జవాబిస్తూ 1957-58 లో 876 గ్రామనాయక శిక్షణ శిబిరాలు నిర్వహింపబడ్డాయనీ 40649 మంది హాజరయ్యారనీ వారిలో 38028 మంది పురుషులు 2628 మంది మహిళలనీ తెలియబరిచారు-

రిటైరైన ప్రభుత్వోద్యోగులకుఇచ్చే పింఛనులో తాత్కాలికంగా పెంపుదల చూపాలని ప్రభుత్వం నిశ్చయించిందని ఆర్థికమంత్రి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రశ్నకు జవాబిచ్చారు- 1957 మార్చి 1 నుండి 100 రూపాయలలోపు పింఛనుదార్లకు ప్రస్తుత మదరాసు రాష్ట్రంలో రు 6లు తాత్కాలికంగా పెంచబడింది-

ఆంధ్రప్రదేశ్‌లోని లైబ్రరీలద్వారా పింఛను తీసుకుంటున్న మద్రాసు ఉత్తర్వు క్రింకికి వచ్చే పింఛనుదార్లకు రు 6లు పెంచాలన్నదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్రంద్వారా మద్రాస్ ప్రభుత్వం కోరింది. అందుకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది దీని వల్ల రాష్ట్రప్రభుత్వానికి రు. 8 లక్షలు అదనపు ఖర్చు ఉంటుందని ఆర్థికమంత్రి అన్నారు-

రెండో పంచవర్ష ప్రణాళికలో రోడ్ల నిర్మాణానికై ఆంధ్ర ప్రాంతానికి 875-94 లక్షలు, తెలంగాణ ప్రాంతానికై రు 185-40 లక్షలు కేటాయించబడినట్లు కమ్యూనికేషన్లమంత్రి శ్రీ నరసింగరావు శ్రీ బి-వి- శివయ్య ప్రశ్నకు జవాబిచ్చారు.

సహకార శాఖామంత్రి మెహిదీ నవాజ్ జంగ్ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వేతర పారిశ్రామిక కర్మాగారాల్లోని కార్మికులకోసం ప్రథమ పంచవర్ష ప్రణాళికలో 106 88 లక్షలు రెండో ప్రణాళికలో 181 88లక్షలు భారత ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు ఈ ధనం గృహ నిర్మాణాలకోసమనీ ముషీరాబాదు చిక్కడపల్లి, సనత్‌నగర్, ఖమ్మంలో గృహనిర్మాణాలు పూర్తయి అయిళ్ళు వాడకానికి కూడా వచ్చాయనీ ఆయన చెప్పారు.

శ్రీ ఎస్-వి-కె- ప్రసాద్ ప్రశ్నకు వ్యవసాయమంత్రి శ్రీ పి- తిమ్మారెడ్డి జవాబిస్తూ 1959 ఫిబ్రవరి 1 నాటికి రాష్ట్రంలో 24 కౌలుదార్ల సేద్యసంఘాలు, 8 సమష్టి సేద్యసంఘాలు, 9 సంయుక్త సేద్యసంఘాలు తెలంగాణలో ఉన్నట్టు వెల్లడించారు

రు- 64200 ఖర్చుతో వెంకటాపురం ప్రాంతంలో ట స్సార్ సిల్కు పరిశ్రమను అభివృద్ధిచేయడానికి ప్రభుత్వంపథకాన్ని మంజూరుచేసిందని పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు శ్రీమతి పి- వాణీరమణారావుకుతెలియబరిచారు- నల్లమర్రిచెట్లు గల 20 ఎకరాల ప్రభుత్వ క్షేత్రాన్ని టస్సార్ కీటకములు ఉన్నవీ లేనిదీ పరిశోధించేందుకు పరిశీలించినట్లుకూడా ఆయన అన్నారు- సాంకేతికసహాయానికై మాత్రం చీరాల, వెంకటాపురం చందుర్లపట్ల అని మూడు సబ్ యూనిట్లుగా నూగూరు జాలూకా విభజింపబడినట్లాయన అన్నారు- 2 వేల రూ॥ యలు వెచ్చించి 80 వేల పట్టు పురుగుల్ని కొన్నట్లు కూడా ఆయన అన్నారు-

ఇరాక్ పశ్చిమ భాగంలో విప్లవ కారుల విజృంభణ

రామాడ్ జిల్లా కేంద్ర స్థానంపై దాడి

బగ్దాద్, మార్చి 17

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మరియు అయిల్ కంపెనీ ఏజన్సీలు మద్దతు పొందుతున్న ఇరాక్ జాతీయ తిరుగుబాటుదారులు ఇక్కడికి పశ్చిమాన 60 మైళ్ళదూరంలోగల రామాడి పట్టణముపై దాడిచేశారు

రామాడిరాష్ట్రం సిరియా సరిహద్దులో కలసివున్నది ఉత్తరఇరాక్‌లోని మాసెపట్టణం మాసూల్‌కు రామాడి 250 మైళ్ళదూరంలోకలదు రామాడి పట్టణంపై జాతీయ విప్లవకారులు ఇరాక్ మాజీ ఉపప్రధాని కర్నల్ అబ్దుల్ సాలెమ్ ఆరిఫ్ మేనల్లునినాయకత్వంలో ఈదాడి జరిపారు ఆరిఫ్‌కు పన్నెత్తు ప్రధాని జనరల్ కాసిమ్‌ను హత్యచేయ ప్రయత్నించాడన్న నేరంపై మరణదండన విధించబడింది- జాతీయ విప్లవకారుల వాయకునిపేరు ఓమ్ రషీద్ హోవైష్ రామాడి రాష్ట్రం ఆటవిక ప్రాంతం యిక్కడ గిరిజనులందు బాతిస్టు అరబ్ సోషలిస్టు పార్టీకి ప్రాబల్యం కలదు- ఇది ఐక్య అరబ్ రిపబ్లిక్‌తో ఇరాక్ సంలీనము కావాలని కోరుతున్నది. తిరుగుబాటుదారులు ఉపయోగించిన మందుగుండు సామగ్రినిబట్టి అది సిరియానుండి సరఫరా అయినదని తేలుతున్నట్టు అల్ ధహారా అను పత్రిక వార్తనున్నది. రామాడి పట్టణంలో 7 వేలమంది [illegible] సైనిక పరిపాలనను నడపనంచేయోసలో

జీవితంలో ప్రథమ పర్యాయం సినిమాచూసిన కొండజాతి ప్రజలు

రాయపూర్, మార్చి 17

రాయపూర్ జిల్లా గాలిబాద్ తహసీల్‌కు చెందిన జంగాడ్, వాగేశ్, కార్లోఝూర్, కురుభట్ గ్రామాలకు సంబంధించిన రెండువేల మంది కొండజాతుల ప్రజలు తమజీవితాల్లో మొట్టమొదటిసారిగా సినిమా ప్రదర్శనం చూశారు ఈ ప్రదర్శనాన్ని సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది

ఈ కొండజాతి ప్రజలు నివసిస్తున్న గ్రామాలు దాదాపు ఏడాదికి 8నెలలు మిగతా జిల్లాతో సమాత్రం సంబంధం ఉండడానికి వీలులేని కారణ్యంలో ఎక్కడో ఉన్నాయి. రాయపూర్ కు 120 మైళ్ళ దూరంలో ఉన్న యీ గ్రామాలనుండి యీకొండజాతిప్రజలు వచ్చి జంగాడ్ లో ఏర్పాటయిన సినిమా ప్రదర్శనం తిలకించారు. సినిమాలో వ్యక్తులు నడవడం, మాట్లాడడం, పాడడం ఇవన్నీ చూసి కొండజాతి ప్రజలు సంతోషం పట్టలేక హర్షధ్వానాలు చేశారు తమగ్రామాలలో ఇలా సినిమా ప్రదర్శనాలు తరుచు ఏర్పరచాలిందిగా కూడా వారు కోరారు-

శిఖరాగ్ర సమావేశానికి అమెరికా సిద్ధమే

రేడియో టెలికాస్ట్ ప్రసంగంలో ఐక్ ప్రకటన

బెర్లిన్‌ను గూర్చి స్పష్టీకరణ కూడా

వాషింగ్‌టన్, మార్చి 17

ఈ వేసంగిలో బెర్లిన్-జర్మనీసమస్యలను గురించి చర్చించేందుకు అవసరమైతే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొడానికి అమెరికా సంసిద్ధంగా ఉండగలదని గతరాత్రి రేడియో - టెలివిజన్ ప్రసంగంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటించాడు.

బెర్లిన్ వ్యవహారంలో అమెరికా ఎదుర్కొంటున్న మూడు సమస్యలు ఉన్నాయని ఐక్ పేర్కొన్నాడు. "(1) అమెరికా మిత్రరాజ్య దళాల జీవితాలతో సంపాదించుకున్న హక్కులు, బాధ్యతల్ని వదులుకోవాలని రష్యా బెదిరింపులకు గురికావడం అయితే ఈ హక్కులు బాధ్యతల్ని వదులుకోడం ఎంతమాత్రం అమెరికాకు అంగీకారయోగ్యంకాదు (2) ఇకపోతే రష్యా పద్ధతివలన బలవంతానైనా యుద్ధానికి దిగడం అమెరికా గాని పాశ్చాత్య రాజ్యాలుగాని యుద్ధానికి దిగాలని భావించడంలేదు- అయినామేము సుస్థిరంగా నిలిస్తే యుద్ధ ప్రమాదము తగ్గగలదనిభావిస్తున్నాం (3)మూడో పద్ధతి సంప్రతింపులు మా భద్రతకు మేము సిద్ధపడుతూ యితరులు చెప్పే కొత్త సూచనలనుకూడా పరిశీలించడం సంప్రతింపులు జరగడానికి అని సార్థకంగా ఉండడానికి మాచేతనయినంత మేము కృషి చేయగలం" అని ఐసెన్‌హోవర్ తన టెలికాస్టు ప్రసంగంలో వెల్లడించారు.

మార్చి 3 వ తేదీన రష్యా అందజేసిన నోట్ అభివృద్ధిపరచబడిన మీద సంప్రతింపులకు అవకాశాన్ని ద్యోతక పరుస్తున్నదని ఐక్ అన్నాడు

త్వరలో విదేశాంగ మంత్రుల స్థాయిని చర్చలు జరిగితే మేమంతా శాంతితో అంగీకారానికి రాగలమని భావిస్తున్నానని కూడా ఐక్ అన్నాడు దీని ఫలితంగా వేసంగిలో శిఖరాగ్ర సమావేశం అవసరమైతే అమెరికా అందుకు సిద్ధమేనని కూడా ఆయన తెలిపాడు-

"అయితే అమెరికా ఏమి చేయజాలదో మాత్రం స్పష్టంగా తెలిసిఉండడం మంచిది- బెర్లిన్‌లోని 20 లక్షల ప్రజల్ని శాంతిని కొనుక్కొనేనెపంతో వదులుకోజాలదు- బలవంతాన శాశ్వతంగా జర్మన్‌ని విభజించడాన్ని అంగీకరింపజాలదు- చిత్తం వచ్చినప్పుడెల్ల అంతర్జాతీయ ఒడంబడికల్ని నిర్లక్ష్య పరచడమనే హక్కు ఏ జాతికి గాని ఉందని గుర్తించజాలదు- ఇలా గుర్తించితే ఆసలు సంప్రదింపులు హాస్యాస్పదమౌతాయి-" అని ఐసెన్‌హోవర్ పలికాడు.-

టెలివిజన్ ప్రసారంలో ఐసెన్‌హోవర్ తన కార్యాలయంనుండే మాట్లాడుతూ - ప్రేక్షకులకు జర్మనీ పటం అంతా చూపించి వివరించాడు- బెర్లిన్ నగరం వివరాలను కూడా ఆయన మ్యాపుద్వారా ప్రేక్షకులకు తెలియజేశాడు-

బెర్లిన్‌ను గురించి చూపిస్తూ ఐక్ ఇప్పుడు మనం ఒక్క అంగుళంకూడా మన బాధ్యతల నుండి వైదొలిగే వీలు లేదు అన్నాడు- పశ్చిమబెర్లిన్‌కు మనం స్వేచ్ఛగా శాంతియుతంగా రాకపోకలు సాగించుకొనే హక్కు వదులుకోజాలమన్నాడు- ఈ హక్కు ఊడలాగాలని రష్యన్‌లు తెరిపిస్తున్నారు- కాని ప్రస్తుత హక్కుల్ని మన్నిస్తూ శాంతిప్రదంగా జీవించే అవకాశాన్ని గుర్తించే ఏ సంప్రదింపులకైనా అమెరికా సిద్ధమే అని ఐక్ స్పష్టం చేశాడు.

.....

కెన్స్ చలనచిత్రోత్సవం

ఇండియా నుండి పోటీకి "లాజ్ వంతి" చిత్రం

ప్యారిస్, మార్చి 17

కేన్స్‌లో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొంటున్న భారతదేశం యీసారి "లాజ్ వంతి" చిత్రాన్ని పోటీకి తీసుకుపోతున్నది- ఏప్రిల్ 30 నుండి మే 15 వరకు సాగే యీ చలన చిత్రోత్సవంలో మొత్తం 21 దేశాలు పోటీ చేస్తున్నాయి-

---

ఇండియా-అమెరికా ఒప్పందానికై సంప్రదింపులు

న్యూఢిల్లీ, మార్చి 17

రెండు దఫాలుగా పన్నులు విధించే పద్ధతిని తొలగించుకుంటూ అమెరికా ఇండియాల మధ్య ఒప్పందం కుదుర్చుకోడానికై నిన్న సంప్రదింపులు ప్రారంభమయ్యాయి ఈ సంప్రదింపులు పారం దినాలు సాగుతాయి

కొల్లేరులోని అన్ సర్వే భూమి

వెంటనే సర్వే చేపట్టాలని విజ్ఞప్తి

ఏలూరు, మార్చి 17

పశ్చిమ గోదావరిజిల్లా వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్షుడైన తరగతుల సంఘ అధ్యక్షుడు ఉరిటి రామయ్య ఈక్రింది విజ్ఞప్తిచేస్తున్నారు

కొల్లేరు భూములలో ఇంకా సర్వేకాని భూమే విశేషంగా ఉంది అన్ సర్వేభూమి ఎంతఉన్నదో ప్రతిసంవత్సరము సాగుకు ప్రభుత్వం ఎంతభూమిని లీజుకు మంజూరు చేస్తుందో, అందులో ఎంతభూమి నికరంగా సాగవుతుందో పర్యవేక్షణ అనుమతి లేకుండానే ఎంత మంది వ్యక్తిగతంగా యెంతెంత అన్ సర్వే భూమిని అక్రమించి సాగుచేసుకుంటున్నారో ఆకచ్చితమైన లెక్కలు లేవు

కొల్లేరు పరియాకు సంబంధించి బహు స్వల్పసంఖ్యలో వామ మాత్రంగా ఉన్న కరణాలు ప్రస్తుతంతయారు చేస్తున్న సాలుపరి సాగులెక్కలపైనవే ప్రభుత్వము ఆధారపడవలసి ఉంది. దాన్యాకోతలు, కుప్పవేతలు అయిన స్వల్పవ్యవధిలోనే వర్షాలు కురవడం వరదలు రావడం- కొల్లేరంతా జలమయంకావడం మూలంగా కరణాలు తయారుచేసిన సాగులెక్కలు తనిఖీ చేయుటకు తగినవ్యవధి పైఅధికారులకు లేకుండా పోతున్నది అకారణం చేత తమలెక్కలకు తిరుగులేదనుసామాన్యంతో- స్వలాభంతో కరణాలు వారి చిత్తానుసారం సాగులెక్కలు తయారు చేస్తున్నారు ఈ సందర్భంలో లంచాలిచ్చిన వారికైన అభిమానాలు ఇవ్వని వారికైన కతలు నిరంకుశంగా పరిదర్శిస్తున్నారు.

వీరు కొల్లేటిఇంజనుదారులకు అనుకూలముగా వ్యవహరిస్తూ వారినుండి పెద్ద మొత్తాలను స్వీకరిస్తున్నారు అమాయక పేదరైతులు- సాసైటీల వారిని పలువిధాలుగా బాధిస్తూ దోపిడీ చేస్తున్నారు ప్రస్తుతం అమలులో ఉన్న "ఎక్ సాల్ లీజ్ మంజూరు" విధానంలో ప్రతి సంవత్సరం అనేక వేచీలు తగాదాలున్నప్పటికీ పేదివారికి, వారిదివీరికి ప్రభుత్వం మార్చించుచూ తమ చుట్టూ, అధికారులచుట్టూ హైదరాబాద్ చుట్టూ [illegible] తిరుగుచూ [illegible] తరతరాలుగా పాతుకుపోయిఉన్న ఈ కరణాలు "కొల్లేటి ప్రభువులుగా" చలామణి అవుతున్నారంటే అతిశయము కాదు

అనేకమంది, యీ కరణాల లాలూచీతో, కొల్లేరు అన్ సర్వే భూమిని 8నుండి 80 ఎకరాల్లోపుచిన్న చిన్న భూఖండాలను అనామతుగా ఆక్రమించుకొని ప్రతి సంవత్సరం దాళవా సాగు స్వేచ్ఛగా చేసుకుంటూనే ఉన్నారు, ఇట్టిబాపతు అన్ సర్వే భూమిలో చాలాభాగం కరణాలు తయారు చేస్తున్న సాగులెక్కలలో చూపనందున ప్రభుత్వానికిఎంతోనష్టంగూడ కలుగుచున్నది.

ప్రభుత్వానికి చెందిన కొల్లేరు అన్ సర్వేభూమిని అనామతుగా ఆక్రమించుకొని సాగుచేసుకుంటున్న కొందరు వాటిని తమ స్వంతపట్టా భూములుగానే భావిస్తూ ఎకరం రెండు మూడు వందల రూపాయల కిమ్మతున ఇతరులకు స్వేచ్ఛగా అమ్ముకుంటున్నారు దస్తావేజులు సైతం వ్రాయించిఇచ్చిన ఇట్టి అమ్మకాలు రకరకాలుగా కొన్ని జరుపబడుతున్నవి

కాబట్టి కొల్లేరు ప్రాంతంలోగల అన్ సర్వేభూమినంతా వెంటనే సర్వే చేయించుట చాలముఖ్యమయినతక్షణ కార్యక్రమంగా ప్రభుత్వంగుర్తించాలి ఇందుకుగాను ప్రస్తుతం ఒక్కొక్క కరణంక్రింద ఉన్న విశాలమగు కొల్లేరు పరియాను తగ్గించి ఇంకా అవసరమగు కరణాలను అదనంగా నియమించాలి ప్రస్తుతం పనిలేదనుకారణంతో ఉద్యోగాలనుండి తొలగింపబడనున్న సర్వేయర్లను కొల్లేరుకు వెంటనే పంపి ఈ వేసవికాలంలోనే అన్ సర్వేభూమినంతా సర్వేచేయించుట చాలాఉత్తమమని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను,

లేఖావళి

నీళ్ళకొరకు ప్రజల్ధర్నా

నీకింద్రాబాదు పురపాలక సంఘములో నిర్లక్ష్యం

అయ్యా!

నీకింద్రాబాదు పురపాలక సంఘమంటే శుభ్రతలో, పనులలో ప్రావీణ్యం వహించియుండెను. కాని యీ రెండు సంవత్సరములనుండి ఆ తెచ్చుకొన్న పేరు ప్రఖ్యాతులు పూర్తిగా నశించుచున్నవి

గత సంవత్సరం నుండి నల్లగుట్టలో (నెం 1 నుండి నెం 40 వరకుగల ఇండ్లు) నీళ్ళకొరకు ప్రతినిత్యము అల్లరులు జరుగుచున్నవి స్త్రీలు గాని, పురుషులుగాని నీళ్ళకొరకు గంట రెండు గంటలవరకు వేచియుండవలసిన పరిస్థితి యేర్పడుచున్నది- అదియుగాక స్త్రీలు నీళ్ళ కొరకు నల్లాప్రక్క ఒకరినొకరు జుట్లు పట్టుకొనిపోట్లాడుకొనుచుందురు అందువలన బస్తీవారము కలిసి అప్లికేషన్ వ్రాసి, ప్రతి యింటి [illegible] సంతకము తీసుకొని పురపాలకసంఘానికి [illegible] వరకు ఒక జాబు, బస్తీ కౌన్సిలర్ కు ఒక జాబు, మేయర్ గారికి ఒక జాబు [illegible] టిమి- కాని [illegible] వంటి [illegible] నట్లు [illegible]

[illegible] ఒక సంఘము [illegible] అశ్రద్ధచూపేది [illegible] సమయములందు [illegible] అశ్రద్ధ చూపుచున్నదంటే మన విచారింపదలచిన విషయము-

ఇకనైన నీకింద్రాబాదు పురపాలకసంఘ అధికారులు మాకు యేర్పడుచున్న కష్టములను తొలగించి మాకు కావలసిన మంచినీటి వసతిని లెటిన్‌లకు సక్రమముగా నీళ్ళు వచ్చునట్లు చేయుట, యింట్

రేడియో

హైదరాబాద్ ఏ

గురువారం, మార్చి 19

25.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎఫ్), 6-35 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 కె. మస్తానయ్య. వాదస్వరం (విజయవాడ నుండి కిలే) 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతపాఠం, 8-45 ప్రసార సమాప్తి

మ॥ 12-30 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-00 కార్మికుల కార్యక్రమం 1-30 కవ్వాలి, నాత్ (కి), 1-50 తె-వా, 2-00 కె. ఎమ్. బేగ్, తుమ్రీ 2-19 ఉ-వా, 2-20 కె ఎమ్. బేగ్ దాదా 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 మరాఠీలో కార్యక్రమము 7-00 తె-వా, 7-15 చిత్ర రూపకము (ఉర్దూ) రచన అలీ అహ్మద్ జలీలీ 7-30 కవనము [విజయవాడనుండి కిలే] 7-45 రాగం, తానం, పల్లవి, కుంభకోణం రాజమాణిక్యం వైల్సె వయొలిన్ తిరుచ్చినుండి కిలే] 8-20 రేడియోన్యూస్ 8-40 విరామ సంగీతం (కి), 8 45 మెట్టికి పద్ధతి కూనికలు, కొలతలు ప్రసంగము 8-55 విరామసంగీతం [కి], 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి కిలే 10-00 వయొలిన్, నిలయ విద్వాంసుడు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42 02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి

30.88 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 ఎమ్ ఎస్. మహాదేవన్ 1-00 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము (కి), 2-30 హైదరాబాద్ ఎ వలె 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

60 14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాదు ఎ వలె 9-15 లలిత సంగీతం బూర్గుల రామమూర్తి (విజయవాడనుండి కిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 కుళోదయము, 6-35 వాద్య సంగీతము 6-40 భక్తి రంజని 7-00 తె-వా 7-15 కె. మస్తానయ్య వాదస్వరం 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హరిశ్చాగళంకరరామ నరసింహశాస్త్రి 1-00 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి కిలే) 1-30 కె మస్తానయ్య వాదస్వరం 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రసమయి 7-45 రాగం, తానం, పల్లవి కుంభకోణం, రాజమాణిక్యం వీణై వయొలిన్ [తిరుచ్చినుండి కిలే] 8-30 రేడియోన్యూస్ 8-40 శాస్త్రీయ సంగీతం (కి), 9-00 అం-వా, 9-15 లలితసంగీతం బూర్గుల రామమూర్తి 9-30 ఆంగ్లంలో కార్యక్రమము 10-00 హరిశ్చాగళంకరరామ నరసింహశాస్త్రి 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

....

విదేశ వ్యవహారాలకు రు.25 కోట్ల డిమాండ్లు

లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 16

విదేశ వ్యవహారాల శాఖ డిమాండ్లపై నేడు లోకసభలో అరు గంటల పాటు చర్చ జరిగింది- చర్చ ప్రారంభం కాకముందు ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ మామూలుగా విదేశవ్యవహారాలతో సంబంధంలేని కొన్ని సమస్యలు, ప్రాంతాలలో అయ్యే ఖర్చు కూడ యిందు చేరిఉన్నదన్నారు- నాగకొండలు, పుదుచ్చేరి మున్నగు ప్రాంతాలకు చెల్లుబోదగ్గ మొత్తాలు కేటాయించబడినవి. ఇవన్నీ అంతర్గత వ్యవహారాలే. కాని ఏదో ఏర్పాటు ద్వారా అని విదేశ వ్యవహారాల శాఖకు చేర్చబడినవి

ఈ శాఖ డిమాండ్లు రు 25 కోట్ల వరకూ ఉన్నవి

.....

సాంఘిక సంక్షేమ పథకాల పురోగతి

కేంద్రసంస్థ సమావేశంలో సమీక్ష

న్యూఢిల్లీ, మార్చి 17

స్వచ్ఛంద సంక్షేమ సంఘాలు గ్రాంటులకోసం పంపుకున్న దరఖాస్తులను పరిశీలించడమేగాక, పారిశ్రామిక శిక్షణ కేంద్రాలను నెలకొల్పేందుకు స్వచ్ఛంద సంస్థలకు గ్రాంటులిచ్చే పథకాన్ని గురించికూడా యీనెల 16వ తేదీన న్యూఢిల్లీలో జరిగే కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ సమావేశంలో చర్చ[illegible] గ్రా[illegible] విస్తరణ పథకాలక[illegible]లభించే విరాళాలను [illegible] వ్యాధుల తరగతుల [illegible]పడుతున్న సంక్షేమ సంఘ[illegible] మొత్తంగమంత్రిత్వశాఖ మం[illegible] గ్రాంటులను గురించి కూడా ఇందులో చర్చలు జరిగినవి.

.....

జాతీయ యువక క్లబ్ గ్రంథాలయం

రాణీ రామదేవరావుగారి విరాళము

కూకట్‌పల్లి, మార్చి 17

జాతీయ యువక సంఘం మరియు గ్రంథాలయ వార్షికోత్సవము 16 ఆదివారము పాయింత్రము గం॥ 5-30 కు జరుపబడినది ఈ సంఘ సహాయార్థమై "లాట్రీ" శ్రీమతి రాణీ కుముదినీదేవి రామదేవరావుగారలచే టికెట్లు తీయబడి డా॥ కె పి కరంత్‌గారు టికెట్లు వెళ్ళిన వారల పేర్లు వెల్లడి చేసిరి

శ్రీ తూండ్ల జానకి రామశర్మ గారలు యువకులు గ్రామానికి సల్పుచున్న కృషిని మరియు వీరికి తగినంత సహకారము లేకున్నను పట్టువదలక సంఘమును నడుపుచున్నందుకు సంతోషమును వెలిబుచ్చిరి శ్రీమతి రాణి గారలు సంఘ సహాయార్థమై రూ- 100లు విరాళముగా నొసంగి ఈ రోజులలో గ్రామాలు ముఖ్యముగా యువకులమీద ఆధారపడి యున్నందున తగినంత కృషి జరుపగలరని ఆశించుచున్నామనిరి- తదనంతరము యువజన సంఘ అధ్యక్షులు శ్రీ మాదవరం రామచంద్రారావుగారలు శ్రీమతి రాణిగారలు తనకెన్నో పనులున్నప్పటికి ఆహ్వానించగానే విచ్చేసినందుకు టికెట్లు అమ్ముటలో తోడ్పడిన యువకులకు కృతజ్ఞతాభివందనము సంధ చేసిరి-

కల్వకుర్తి తాలూకాలో టోర్నమెంట్సు

మిడ్జిల, మార్చి 17

కల్వకుర్తి తాలూకా వెస్టుసర్కిల్ లోని మిడ్జిల గ్రామమందు తేది 18 నుండి 15 ఫిబ్రవరి 59 వరకు టోర్నమెంట్సు జరిగినవి

18-2-59న ఉదయము 9 గంటలకు శ్రీ సయ్యద్ జమాలొద్దీన్ అహమద్ తహశీల్దారు కల్వకుర్తి గారు ప్రారంభోత్సవము గావించిరి.

శ్రీ నరహరిరావు టోర్నమెంట్సు పెనిడెంటుగారు శ్రీ రాంకోటేశ్వర్ రావు నాయబు తహశీల్దారు గారును ఆటలపోటీలవలని లాభములనుగురించి ఉపన్యసించిరి

28పాఠశాలల విద్యార్థులు టోర్నమెంట్సులో పాల్గొనిరి- టోర్నమెంట్సుకు హాజరయిన వారిసంఖ్య 740 మంది- ఈ 740 మందికి గ్రామప్రముఖులు మూడురోజులు భోజన వసతులు ఏర్పాటుచేసిరి భోజన వసతికి అయినఖర్చు రూ- 949 25 ఎన్-పి లు

ప్రతినిత్యము రాత్రి 8 గంటలకు విద్యార్థుల వక్తృత్వ కలాపములను, డ్రామాలును జరిగినవి ఇవి జయకరముగా జరుగుటకు శ్రీ రంగారావు బి డి ఓ గారు జనరేటర్‌ను మైకును వొసంగిరి వీటి పద్విని యోగార్థము శ్రీ సంజీవప్పకాశ్ రెడ్డి ఎస్. ఇ ఓ గారు ఎక్కువ శ్రద్ధవహించిరి

15-2-59న శ్రీయుత ఎస్. ఇ- ఓ మహబూబ్‌నగర్ గారు సీనియర్ నాజీరగు శ్రీ రంగారావుగారితో హాజరైరి

సాయంకాలము 6.30 గంటలకు గెలుపొందిన విద్యార్థులకు శ్రీ యస్ ఇ ఓ గారు బహుమతులు పంచిరి- తదుపరి శ్రీ యస్. డి- ఓ- గారు ఆటలపోటీల వలని మేలులను గూర్చి ఉపన్యసించిరి-

మిడ్జిల గ్రామస్తులు తమ గ్రామ పాఠశాలలో 8వ గ్రేడుకొరకు మనవి పత్రము అందజేసుకోగా శ్రీ యస్. ఇ- ఓ గారు అంగీకరించిరి.

శ్రీ జి-పెంటారెడ్డి [ప-ఉ-మిడ్జిల[టోర్నమెంట్సు లోకల్ సెక్రెటరిగారి వందనార్పణముతో టోర్నమెంట్సు ముగింపబడెను-

.....

ఎల్.డి.సి. ఉద్యోగాలు

అభ్యర్థులను ఎంచుకోవడానికి కమిటీ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 17

ఢిల్లీలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయంలో పేర్లను రిజిస్టరుచేసుకున్న అభ్యర్థులలో లోవర్ డివిజన్ గుమాస్తాలుగా పనిచేయడానికి తగినవారిని ఉంచి, ఒకజాబితాను తయారు చేయడానికి దేశీయాంగ మంత్రిత్వశాఖ ఒక కమిటీని నియమించింది

లోవర్ డివిజన్ గుమాస్తా ఉద్యోగాలకు ఖాళీలేర్పడినప్పుడు, వాటిని భర్తీ చేయడానికి ఢిల్లీఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయం యీజాబితాలోనుంచి అభ్యర్థులనునిపార్సుచేస్తుంది. సెక్రెటేరియట్ లోనూ, యితర అనుబంధ కార్యాలయాలలోనూ ఉద్యోగాలిచ్చే అధికారులు సాధారణంగా యీ సిఫార్సులను ఆమోదిస్తారు

ఈ కమిటీలో దేశీయాంగ మంత్రిత్వశాఖ ఉపకార్యదర్శి, ఉపాధి కల్పనశాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయం ప్రతినిధి, ఇతర మంత్రిత్వ శాఖలనుంచి ఒకఉపకార్యదర్శి (వీరు మారుతూవుంటారు) సభ్యులుగా వుంటారు.

.....

ఉజ్బెకిస్తాను ప్రధాని

మాస్కో, మార్చి 17

సమద్‌ఖండ్ కమ్యూనిస్టు పార్టి ప్రథమ కార్యదర్శి అరిఫ్ అలిమోవ్ ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్ ప్రధానిగా నియమింపబడినాడు.

కర్నూలు కడప కాలువ నీరు

ఈ నెలాఖరువరకు సరఫరాచేయు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 17

కర్నూలు జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి యాతం మహానందిరెడ్డి ఇం అయ్యపరెడ్డి ఎన్-కె. లింగం, జి-వెంకటరెడ్డి ఎం-ఎల్-ఎ వెంట ఇరిగేషన్ మంత్రి కె-వి-నరసింగరావును కలసి మార్చి నెలాఖరువరకు కర్నూలు కడప కాలువ కింద నీరు సరఫరాచేసి మంత్రాలయ నెరులు తాలూకాలలోని 6వేల ఎకరాల పరిపంటకు కాపాడవలసినదిగా కోరారు-

ప్రభుత్వం ఈ కాలువకు మరమ్మతులు చేయవలసి ఉన్నందున మార్చి 15 వరకు మాత్రమే నీరు సరఫరా చేయుటకు నిర్ణయించి ఉండెను ఈ ప్రతినిధివర్గం కోర్కెపై నీటిని మార్చి ఆఖరువరకు సరఫరా చేయించుటకు మంత్రి అంగీకరించారు.

....

శ్రీశైలంయాత్రికుల నుండి వసూళ్లు

చెంచుల సంక్షేమానికి వినియోగింపబడేలా చూడగలమని మంత్రి తిమ్మారెడ్డి

హైదరాబాద్, మార్చి 17

శ్రీశైలానికి వెళ్లేయాత్రికులనుండి చెంచుల సంక్షేమానికై వసూలుచేయబడే విరాళాలు సక్రమంగా వినియోగింపబడేలా శ్రమ చూడగలమని వ్యవసాయమంత్రి పి తిమ్మారెడ్డినిన్న శాసనసభలో హామీ ఇచ్చారు

వానిలాల్ గోపాలకృష్ణయ్య మరో ఐదుగురు వేసిన ప్రశ్నకు జవాబిస్తూ పై విధంగా తెలిపారు. శ్రీ గోపాలకృష్ణయ్య శ్రీశైలానికి వెళ్ళే యాత్రికుల నుండి అటవీ శాఖ అధికారులు తలా రెండణాల చొప్పున వసూలు చేస్తున్నారని వీనికి సక్రమ్యలిచ్చేలు గూడా ఇవ్వబడటంలేదనీ చేయబడుతున్నదనీ తెచ్చారు

.....

ఈ వేసంగిలో శిఖరాగ్ర సమావేశం

మాక్మిలన్ ఐసెన్‌హోవర్‌ను ఒప్పించగలడని ఊహాగానం

వాషింగ్టన్, మార్చి 17

విదేశాంగమంత్రుల సమావేశంలో వ్యవహారం ఎలా జరిగినా సరే రష్యాతో శిఖరాగ్ర సమావేశానికిమాత్రం అంగీకరించాల్సిందిగా బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌ను ఒత్తిడి చేయగలడని అనుకుంటున్నారు.

మాక్మిలన్-ఐసెన్‌హోవర్ సంభాషణలు గురువారంనాడు ప్రారంభం కానున్నాయి. మేరీ ల్యాండ్‌లోని కేంప్ డేవిడ్ అనుచోట ఒక వివిక్త ప్రదేశములో యీ చర్చలు జరుగుతాయి బెర్లిన్ సమస్యపై పాశ్చాత్యరాజ్యాలన్నీ సమైక్యంగా తీసుకోదలిచిన చర్యను గురించి పరిశోధించే ప్రయత్నాల్లో మాక్మిలన్ - ఐక్ చర్చలు పరాకాష్ఠ అని భావించబడుతున్నది

విదేశాంగ మంత్రుల సమావేశం ద్వారా ముందు ఏర్పాట్లన్నీ చేసి కొంతవరకైనా అంగీకారం కుదిరే పరిస్థితిలో శిఖరాగ్ర చర్చలు జరగాలని డల్లెస్ నిర్ణయించిన ప్రకారం అమెరికా విధానం యీవరకే నిర్దిష్టపరుపబడింది- అయినా యీ వేసంగిలో శిఖరాగ్ర సమావేశం తప్పనిసరి అని మాత్రం ఇక్కడి అభిజ్ఞవర్గాలు నమ్మకం వెల్లడిస్తున్నాయి

ఉభయవ్యాధి నివారణ శిక్షణ కేంద్రాలు

కొత్తఢిల్లీ, మార్చి 17

1958 జూన్‌లో హైదరాబాదులో ఒక ఉభయవ్యాధి చికిత్సా ప్రయోగ ప్రదర్శన, శిక్షణకేంద్రం నెలకొల్పడింపబడినదని ఆరోగ్యమంత్రి శ్రీ డి పి కర్మార్కర్ లోకసభలో శ్రీసుబోధ్ హాండా అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు మరో కేంద్రం పాటియాలాలో త్వరలో నెలకొల్పబడుతుందనీ అగ్రాలో భవనాలూ అవీ తయారైనట్లు ప్రభుత్వం అవసరమైనసిబ్బందిని సమకూర్చిన తర్వాత మూడో కేంద్రాన్ని అక్కడ ప్రారంభించాలని సంకల్పించబడిందనీ ఆయన వివరించారు

.....

ఆల్విన్ మెటల్ వర్క్స్ వర్కర్స్ యూనియన్

హైదరాబాద్, మార్చి 17

ఆల్విన్ మెటల్ వర్క్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా రామస్వామి ఎన్నికయినారు ఈ సంఘం ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ ఈ ఎన్నికలో రామస్వామికి 687ఓట్లు అతని ప్రత్యర్థికి 350 ఓట్లు వచ్చాయి కె ఎస్ నారాయణ ఎం ఎల్ ఎ ఈ ఎన్నికల పర్యవేక్షించారు

పశువ్యాధుల నివారణ

టీకాలమందు తయారి

న్యూఢిల్లీ, మార్చి 17

పశువులకు సాధారణంగా చీమూ, నెత్తురు కారే ఒకరకం వ్యాధిని నివారించడానికి రాణీపేట (మద్రాసు) లోని పశువైద్య పరిశోధనా సంస్థ, ఇజత్‌నగర్ [ఉత్తర ప్రదేశ్] లోని భారత పశువైద్య పరిశోధనా సంస్థ టీకాలమందును తయారుచేశాయి ఈ వ్యాధి ప్రతిపేటా వస్తూ ఉంటుంది- పాడిపశువులకుకూడా ముప్పు తెస్తుంది

ఢిల్లీలో యీ మధ్యజరిగిన భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ శాలూకు పశువ్యాధి తెగుళ్ళ వ్యవహారాల సంఘం సమావేశంలో యీ విషయం వ్యక్తమయింది- దేశంలో వివిధప్రాంతాలలో ప్రబలంగాఉండే పశువ్యాధులను నివారించడానికి యీ సంఘం 54 పరిశోధనా పథకాలను పరిశీలించింది-

కోళ్ళకు వచ్చే "సైరో హెటోవిస్" అనే ప్రమాదకరమైన వ్యాధిని నివారించడానికి కూడా ఒక టీకాలమందు తయారు చేయబడింది దీనిని భారీఎత్తున ఉత్పత్తి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి-

ఆవులూ, గేదెల పొదుగు వ్యాధులను నివారించేందుకు గూడా పరిశోధనలు జరిగాయి- అందుకు కారణాలు కనిపెట్టి, తగిన నివారణ మందులను రూపొందించారు-

పశువ్యాధి నివారణరంగంలో పని చేస్తున్నవారికి యీ పరిశోధనా ఫలితాలను అందజేసేందుకు భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ తగుఏర్పాట్లు చేస్తోంది-

---

పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజివారిచే రాకెటు ప్రయోగం

చండీగఢ్, మార్చి 17

నిన్న ఉదయం నారాయణగఢ్ సమీపానగల పళ్ళిమకమాండుపైరింగ్ రేంజ్‌వద్ద పంజాబ్ ఇంజనీరింగు కాలేజి ఊర్ధ్వ ప్రయాణ ఒక రాకెటు ప్రయోగించబడింది- ఈ రాకెట్ ఆకాశంలో 12 వందల అడుగుల ఎత్తుకు పోయి పేలిపోయింది-

చండీగఢ్‌లోని ఇంజనీరింగు కాలేజి మెకానికల్ ఇంజనీరింగు విభాగపు సివిల్ ఇయర్ విద్యార్థులు యీ రాకెటు నిర్మించారు-

---

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఫ్యాన్‌గంజ్ హైదరాబాదు
ఫోన్ 4412

హైదరాబాదు మార్చి 17
180 కేజీల పల్లా ఒక్కంటికి

కొడుకియ్యం	55-0-0 55-8-0
నెంబర్లు కొ॥	59-0-0 59-0-0
పాంబర్లు పా॥	70-0-0 71-0-0
కొత్తపాంబర్లు	60-0-0 65-0-0
కూకలు	25-0-0 42-0-0
వరంగల్ పాం॥ పా॥	78-0-0 78 0-0
కందులుపెద్దవి కొ॥	68-0-0 69-0-0
కందులుచిన్నవి కొ॥	58-0-0 62-0-0
మినుములు	56-0-0 59-8-0
పెసలుకొ॥	68-0-0 69-12-0
బెల్లం	46-0-0 54 0-0
పెసర్లు కొ॥	57-0-0 63-0-0
శెనగపిండి	39-0-0 42-0-0
పచ్చకొన్నలు	85-0-0 96-0-0
ఉరవకాయలు	140-0-0 200-0 0
పసుపు	60-0-0 65-0-0
పుల్లిగడ్డ కొ॥	13-0-0 17-0-0
చింతపండు కొ॥	105-0-0 114-0-0
పల్లి పులువలు	85-8-0 86-4-0
తెల్లనువ్వులు	90-0-0 100-0-0
పెద్ద కందిపప్పు	92-0-0 94-0-0
చిన్న కందిపప్పు	85-0-0 86-0-0
శెనగపప్పు	82-0-0 84-0-0
పెసరపప్పు	80-0-0 88-0-0
మినుపపప్పు	77-0-0 78-0-0
లంకపిండి	72-0-0 79-0-0
12 కేజీల	
అల్లం	9-0-0 10-0-0
యెల్లిగడ్డ	4 8-0 6-0-0
పల్కునూనె	17-8-0
అలుగడ్డలు	3-4-0 4-4-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

నిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, మార్చి 17

బంగారం	119-0-0
ఆర్నోక్ పీపులు	119-8-0
సవరను	75-0-0
వెండి 100తు.	201-30-
చిల్లర తు॥	2-6-0

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, (పన్నుశాఖ)

హైదరాబాద్-ద.

ప్రకటన

1955 సం॥ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆక్టు యొక్క 239 సెక్షన్ ప్రకారము మోటారు వాహనములు కలిగియుండి మునిసిపల్ వాహనపు పన్ను చెల్లించవలసిన ప్రతివారికి ఇందుమూలముగా తెలియచేయడమేమనగా పన్ను చెల్లించువారి సౌకర్యార్థము రిజిస్ట్రేషన్ కాలము మొదలిడు 1-4-1959 తేదిమండి పోలీసు కమిషనర్ కార్యాలయము ఆవరణముయందు మునిసిపల్ వాహనపు పన్ను వసూలు చేయుటకు ఏర్పాట్లు చేయబడినవి. గనుక మోటారువాహన యజమానులందరు యీ విషయము గమనించెదరుగాక

(సం.) సి. ఎన్. శాస్త్రి,
ఐ. ఎ. యస్.
కమిషనర్

నగరమునకు ఫ్యాషన్ వచ్చినది. నేడే స్త్రీల రోజు

భారతదేశంలోని రాజధానులలోను మరియు కుటీరాలలో నివసించు వారు అలంకరించుకొనుటకు అన్ని విధములా తగియుండి మామూలువస్తువులలో ప్రతివారిని ఆకర్షించుచున్న ఈ సమూహాలను అధునాతన పద్ధతులలో తయారుచేసి

కాలిక్లాత్ గుమ్మటములో ప్రదర్శింపబడు చున్నవి.

కాలిక్లాత్ ప్రదర్శన మరియు అమ్మకము

ఉచిత ప్రవేశము ఉ॥ 9-0 నుండి 11-0 గంటలవరకు మ॥ 3 నుండి రాత్రి 9-0 గం॥ వరకు గుమ్మటంలోపల రు. 3 లేక అంతకన్నా ఎక్కువ విలువగల వస్త్రము కొన్నవారికి మాత్రమే ప్రవేశము గలదు

ప్రతి రోజు

ఫ్యాషన్ ప్రదర్శన

సా॥ 7-0 గంటలకు

ప్రతి ఆదివారము సా॥ 5-0 గం॥ మ్యాటినీ షో గలదు.
ప్రతి బుధవారము మహిళలకై ప్రత్యేకింప బడినది

దయచేయండి

కాలిక్లాత్ గుమ్మటం

ఫతేమైదాన్, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంఘము,

విజయవాడవారి జ్ఞాపకార్థము

ఉదయశంకర్

సమర్పించుచున్న

* రామ్‌లీల *

(తులసీదాసు రామాయణము ననుసరించి)

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన

ఎగ్జిబిషన్ థియేటర్, హైదరాబాద్‌లో

మార్చి 18 వ తేది బుధవారము రాత్రి 9-00 గం॥ జరుగును.

ప్రవేశరుసుము

రు 10/- రు. 5/- రు. 3/- రు 2/- రు 1/-

రిజర్వుడ్ తరగతులు, రు 10/- మరియు రు. 5/- లకు ఎగ్జిబిషన్ థియేటరువద్ద అడ్వాన్సుబుకింగ్.

(Bahar)

శతమూలికాదిలేహ్యము

ఇది మిక్కిలి సారవంతమగు 100 మూలికలచేతను, ప్రశస్తమైన అభ్రక భస్మము మొదలగు 5 భస్మములతోడను తయారు చేయబడినది స్త్రీ పురుషాదుల సమస్త సుఖవ్యాధులను, నవాయి మేహపుండ్లను, ఎరుపు తెలుపు మచ్చలు, బగ్గెలు, వ్రణములు, స్త్రీల ఋతుశూలలు, నష్టసంతానము గర్భవిచ్ఛిత్తి అనగా 4వ మాసము మొదలు 8వ మాసమువరకూ గర్భముపోవుట నివారించి సంతానవతులుగా చేయును అశక్తులుకొనిన రోగులు దీనిని సేవించి పూర్ణారోగ్యముపొంది బంగారు పతకములను, యోగ్యతాపత్రికలను ఇచ్చియున్నారు. దీనితో మా ఋతుశూలంగజకేసరి కూడ సేవించిన స్త్రీల ఋతుశూల నివారించి సంతానవంతులుగచేయును. లోహాభ్రకసిందూరముతో తు॥ 40 రు 18.

కేటలాగు వైద్య పత్రికలో ఉచితము.

శ్రీ భుజంగరాజ్ వైద్యశాల,

శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు తయారుచేయు సంస్థ
హెడ్డాఫీసు:- తాళ్లరేవు, తూర్పుగోదావరి



ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు
పాపిలాగ్ హౌస్, విట్టల్ రోడ్, బొంబాయి-1
DA-58



4 వ సంయుక్త వారము
విక్రమ్ ప్రొడక్షన్సు వారి
"రాజా మలయ సింహ"
నిర్మాత దర్శకుడు: బి యస్ రంగా.



దీపక్ మహల్ ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు 6-0, 9-30 గం॥
మరియు రామా టాకీస్ - వరంగల్.
(Nima) నవయుగ రిలీజ్.

4 వ సంయుక్త వారము.
సుజనా పిక్చర్స్ వారి
నర్తకీ తులసి
(తెలుగు)
డా॥ గుమ్మడి, యస్. వరలక్ష్మి, కృష్ణకుమారి, అమర్‌నాథ్, కుటుంబరావు.
సాగర్ & రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు 6-15, 9-30 గం॥
మార్కండేయ- వరంగల్.
Trupix చమ్రియా విడుదల.

2 వ వారము
అన్నపూర్ణా వారి
మాంగల్య బలం
రాహత్ మహల్ - ముషీరాబాద్,
నేడు 2 ఆటలు:- 6-0, 9-30 గం॥
మరియు రమేష్ - నిజామాబాద్. జైహింద్-సూర్యాపేట
(Trupix) (నవయుగ రిలీజ్)

ఆఖరి వారము
ప్లాజా - సికింద్రాబాద్. ఫోన్: 6555.
సెసిల్ బి డి మిల్ సమర్పించు
ది టెన్ కమాండ్‌మెంట్స్
ప్రతిరోజు 3 ఆటలు - సా॥ 5-0 & 9-15 గం॥
పాఠశాలలు, కాలేజీలవారు ప్రత్యేక ఆటలకొరకు మేనేజర్‌తో సంప్రదించండి

ప్రేక్షకుల కోరికపై తిరిగి నేడు సా॥ 6-30 గం॥ విడుదల
పారిజాతా పిక్చర్స్
"ఫిర్ సుభా హోగి"
డా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా,
ప్రభాత్ - హైదరాబాద్.
శ్రీ సినీ కార్పొరేషన్.

7 వ సంయుక్త వారము
శివాజీ ప్రొడక్షన్స్
* అమర్ దీప్ *
తారాగణం: దేవానంద్, వైజయంతిమాల, పద్మిని, ప్రాణ్, రాగిణి, బిపిన్ గుప్త, ముక్రి, డేవిడ్, శివరాజ్, జానీవాకర్.
జమ్‌ఖండ్ మహల్ & అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్,
(Trupix) అగస్త్య పిక్చర్స్ విడుదల.

ఇప్పుడిక వెంటనే శిక్షణ కార్యక్రమం

నమూనా వ్యవసాయ క్షేత్రాల్ని కూడ ప్రారంభించాలని రాష్ట్రాలకు నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 16

నమూనా వ్యవసాయ క్షేత్రాల్ని నెలకొల్పడం ద్వారాను, కార్యకర్తలకు శిక్షణ యివ్వడం ద్వారాను సహకార వ్యవసాయంపై నాగపూర్ కాంగ్రెసు తీర్మానాన్ను అమలు జరపడానికి యిప్పుడిక పూనుకోవాలని ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో చెప్పారు

సర్వీసు సహకార సంఘాలకు సంబంధించిన సమస్యల పరిష్కరించడానికి సమర్థులకు రాష్ట్రప్రభుత్వాలు శిక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు వీరికి ఆరు మాసాల శిక్షణవాలనీ, వీరిపై మరో దళలోనివారికి యింకా విస్తృత శిక్షణ అవసరమనీ నెహ్రూ అన్నారు ఈ శిక్షణ కార్యక్రమాన్ని వెంటనే చేపడితే గాని మాటలన్నీ వ్యర్థమన్నారు-

ఈ సంస్కరణల్ని అమలు జరపడమేగాక దేశములో కొత్త సాంఘిక సంస్థను అభివృద్ధిపరచడం అవసరమని ఆయనన్నారు.

సహకార సేద్యాన్ని వ్యతిరేకించేవారుకూడ సర్వీసు సహకార సంఘాల్ని వ్యతిరేకించలేదనీ, అందువలన వీటిని త్వరలో నెలకొల్పాలనీ నెహ్రూ అన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణకు సైనికాధికారి శిక్షణ

విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించడానికి విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఒక సైనికాధికారిచే నిర్బంధంగా శిక్షణ యిప్పించాలనే పథకాన్ని విద్యపై కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ స్థాయీసంఘం ఏకగ్రీవముగా సిఫార్సుచేసింది- శిక్షణ కాలంలో విద్యార్థులు ఏదో వ్యాపారాన్ని నేర్చుకోవాలని కూడ స్థాయీ సంఘం సిఫార్సుచేసింది. ఈ సూచనను పరిశీలిస్తానని విద్యామంత్రి డా॥ శ్రీమాలి అన్నారు-

హరిజన పురోహిత సంఘ హాస్టలుకు వస్త్రదానము

హైదరాబాద్, మార్చి 17

శ్రీ చెన్నకేశవ సంస్కృత పాఠశాలకు కౌన్సిల్ ఆఫ్ సంస్కృత ఎడ్యుకేషన్ కార్యదర్శి శ్రీ ఎం సౌందర్ రాజన్ అయ్యంగారు రు200/ విలువగల వస్త్రములు విరాళమిచ్చారు శ్రీ రాజనాల లక్ష్మీపతి [కంట్రాక్టరు] వాటిని పంచి రు 50/ బహూకరించారు శ్రీ యం. రామానుజాచార్యులు కృతజ్ఞత లర్పించారు మిఠాయి పిల్లలకు పంచబడింది

రిక్షా డ్రైవింగ్ లైసెన్సులు

హైదరాబాద్, మార్చి 17

గత సంవత్సరం మున్సిపల్ కార్పొరేషన్ 10428 మంది రిక్షా తోలుటకు లైసెన్సుల ఇచ్చినది 1958-59 సంవత్సరానికి ఇప్పటివరకు 8449 మంది మాత్రమే తమ లైసెన్సుల రిన్యూ చేయించుకొన్నారు.

అమీర్ పేటలో దొంగసారా భట్టీలు

హైద్రాబాద్, మార్చి 17

అమీర్ పేటలోని ఐదు ఇండ్ల పై ఎక్సైజు అధికారులు పోలీసులు దాడి చేసి 5 సారాభట్టీల పట్టుకున్నారు- 400 గ్యాలన్ల నాటుసారా గూడా వీరికి లభించినది- ఈ సందర్భంగా నలుగురు అరెస్టు చేయబడినారు-

సైన్సుటీచర్ల సంఘం

హైదరాబాద్, మార్చి 17

ఉస్మానియా ట్రైనింగ్ కాలేజి ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సైన్సు టీచర్ల సమావేశం జరిగి వీరు ఒక సంఘంగా రూపొందారు. దీనికి చంచల్ గూడా ప్రభుత్వ హైస్కూలుకు చెందిన ఫకీర్ మహ్మద్ అధ్యక్షుని గాను టి- కుంజు అల్ సెయింట్సు హైస్కూలు ఉపాధ్యక్షునిగాను పి- నాగస్వామి ముఫీదుల్ ఆమ్ హైస్కూలు కార్యదర్శిగాను చాదర్ ఘాట్ ప్రభుత్వ బాలికా పాఠశాలకు చెందిన శారదాదేవి కోశాధికారిగాను ఎన్నికయినారు

కాళ్ళతయ్యారీ పరిశ్రమకు బ్రిటిష్ ఎం. పి విరాళం

న్యూకాసిల్, మార్చి 17

పూనావద్ద సస్వాడ్ అను గ్రామములో కాళ్ళు తయారు చేసే పరిశ్రమకు యం॥కాలు సమకూర్చేనిమిత్తం 300 పౌండ్లింగులు విలువ చేసే చెక్కు ఒకటి బ్రిటన్‌లోని భారత హైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు అందజేయబడింది రెండేళ్ళ క్రితం ఆ గ్రామాన్ని సందర్శించిన స్థానిక ఎం పి బ్లెంకిన్‌సోప్ అను వాతడు యీ ధనాన్ని సేకరించాడు

గ్రామ వార్తలు

ఊటూరు ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం

ఊటూరు, మార్చి 17

7-3-59 శనివారం ఉదయం గంటలు 10-30 లకు డిప్యూటీ రిజిస్ట్రార్ సహకారశాఖ కరీంనగర్ గారి అధ్యక్షతన మరియు సోషల్ సర్వీసు ఆఫీసర్ శ్రీ వెంకటేశ్ శ్రీడి- బాలయ్య అధ్యక్షులు ఉన్ని. గృ-పా-న- సంఘం కరీంనగర్ ఆధ్వర్యమున నూతన భవన శంకుస్థాపన శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ సహకారశాఖ కరీంనగర్ గారి కరకమలములచే మరియు సోషల్ సర్వీస్ ఆఫీసర్ శ్రీ వెంకటేశం శ్రీ డి- బాలయ్య అధ్యక్షులు ఉన్ని గృ-పా-న- సంఘం కరీంనగర్ గార్ల కరకమలములచే నూతన భవన ప్రారంభోత్సవము జరుపబడినది-

7 గంటలు 12 లకు సంఘ ఆవరణలోనికి శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ గారికి సంఘ అధ్యక్షులు మరియు శ్రీ కార్యదర్శిగారలు సంఘపక్షమునుండి ఖరీదు చేయబడిన భూమిగుంటలు [18] సర్వే నెంబర్ [527] రు- 2700/- గల దానిని ఖరీదు చేయబడెనని వివరించిరి- పై ఖరీదు చేయబడిన భూమిలో గుంటలు [8] భవన నిర్మాణముగూర్చి మరియు గుంటలు [8] వీవింగ్ షెడ్ల గూర్చి గుంటలు [4] ఫ్లయ్ షెడ్ మొగ్గాల భవన నిర్మాణము గూర్చి తక్కించేసిన భూమిని శ్రీ వారికి దృష్టిలోనికి తేబడినది- వీవింగ్ షెడ్‌లకై 18 రు- 400/- చొప్పున [10] షెడ్‌లకు రు- 4000/- గ్రాంటుగా ఇవ్వగలరని శ్రీ వారిని కోరనైనది- ఫ్లయ్ షెడ్ మొగ్గాల భవన నిర్మాణమునకై గ్రాంటుగా డబ్బు మంజూరు ఇప్పించగలందులకై శ్రీ వారిని కోరనైనది- పైవిషయముల గూర్చి శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ సహకారశాఖ కరీంనగర్ గారిని వెంటనే చానిపై దయయుంచి రిగ్ మండు చేయగలందులకు కోరనైనది

ఎల్లారెడ్డి తాలూకాలో పశువుల డాక్టరు కొరత

ఎల్లారెడ్డి మార్చి 17

సుమారు ఆరు మాసములనుండి పశువుల డాక్టరు యీ తాలూకాలో లేనందున పశువులకు వచ్చు జబ్బులను బాగుచేసే దిక్కులేక పోవుచున్నది పల్లెలలో పశువులు మరణించుచున్నవి ప్రభుత్వపు పశు అభివృద్ధి పశుపోషణ కార్యక్రమాలు యీ రకంగా యీ తాలూకాలో కుంటు పడుతున్నది, కావున ప్రభుత్వము అతితొందరగా పశువుల డాక్టరును నియమించవలెనని కోరబడుతున్నది

.....

అంబరు చరఖా శిక్షణ కేంద్రము

కోరుకొల్లు, మార్చి 17

12-3-1959 సంవత్సరం భీమవరం తాలూకా కోరుకొల్లు గ్రామములో శ్రీ అన్నపూర్ణాదేవి మహిళా సంఘం వారి యాజమాన్యమున శ్రీ మతి ముదుండి కాంతమ్మగారి అధ్యక్షతన సభ జరుపబడి 113 సంవత్సరములు వయస్సు కలశత వృద్ధు, యిప్పటికీ కాంగ్రెసు సేవచేస్తూన్న శ్రీమతిపోట పర్తి కనకమ్మగారిచే అంబరు చరఖా శిక్షణకేంద్రముకు ప్రారంభోత్సవము జరుపబడెను అంబరు చరఖా ప్రాముఖ్యతను గురించి గ్రామ ఆర్గనైజరు శ్రీ కొడాలి వెంకటేశ్వర్లు, అంబరు చరఖా ఇనస్పెక్ట్రిస్సు శ్రీమతి జంపన చెంచమ్మగార్లుమాట్లాడిరి అన్నపూర్ణాదేవి మహిళా సంఘము ప్రథమవార్షికోత్సవము శ్రీమతి జంపన చెంచమ్మగారి అధ్యక్షతను జరుపబడి సంఘ కార్యదర్శిని శ్రీమతి శ్రీ గిరి రత్నమాల గారిచే వార్షిక నివేదిక సమర్పింపబడి అంగీకరింపబడెను సంఘము స్థాపింపబడినది మొదలు జరిగినకృషిని సంఘాధ్యక్షురాలు శ్రీమతి మంతెన లీలావతమ్మగారు వివరముగ తెలియపరచిరి మహిళాసంఘముల ఆవశ్యకతను గురించి అవి చేయుచున్న కృషిని గురించి శ్రీమతులు గొట్టిముక్కుల వెంకాయమ్మ, పి సూర్యకాంతమ్మ దళపాపా ప్రసిద్ధ శ్రీ శర్మ శ్రీ టి. అప్పారావు, శ్రీ టి వెంకన్నమున్నగు ప్రముఖులు ఉపన్యసించిరి అల్పాహార విందొనర్పబడిన పిదప కార్యదర్శిని సభాభివందనములతో సభ ముగింపబడినది

పితాపురం తాలూకా విశ్వబ్రాహ్మణ సంఘం

ప్రథమవార్షిక మహాసభ

తీర్మానాలు

పితాపురం, మార్చి 17

7-3-1959 వ నేడి శనివారము మధ్యాహ్నం 2 గంటలకు బోర్డు గరల్ స్కూలు భవనములో పితాపురం తాలూకా విశ్వబ్రాహ్మణసంఘ ప్రథమ వార్షికమహాజనసభ శ్రీగానాల రాధాకృష్ణయ్య అధ్యక్షతలో జరిగింది శ్రీనరదా వరహానరసింహము సభను ప్రారంభించిరి శ్రీ జి వి ఆచార్య శ్రీచల్లపల్లి మల్లికార్జునరావు శ్రీ రాజా వి వి రామజగపతి రాజాలహద్దూరు శ్రీ జలగం వీరాజీ ఉపన్యసించిరి. వివిధ శిక్షాలనుండి గ్రామాలనుండి సుమారు నాల్గు వందలమంది సంఘీయులు, పేరుకులు విచ్చేసిరి సభాధ్యక్షులు శ్రీ గానాల రాధాకృష్ణయ్య సంఘ ఐక్యత గూర్చి నేడు బంగారు వెండిపనివారు పొందుచున్న కష్టముల గూర్చియు గ్రామాలలోయున్న కమ్మరము, వడము పనిచేయువారు పని లేక బాధపడుచున్న బాధలగూర్చియు రైతులు ట్రాక్టర్లు ఉపయోగించుటవలన కమ్మరము వడ్రము పనిచేయువారికి విశేషమైన నష్టము కలిగిన విషయములగూర్చియు వారి అధ్యక్షోపన్యాసములో ప్రసంగించిరి

ఈదిగువ ఉదాహరించిన తీర్మానములు మహాసభచే ఆమోదించబడినవి

బంగారు వెండి నగల వ్యాపారులు రాష్ట్రేతరములనుండి బంగారు వెండి నగలు దిగుమతిని అరికట్టించి, రాష్ట్రములో యుండేపనివారికి పనికల్పించవలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారినియీ మహాసభ వినయపూర్వకంగాకోరుచున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోయున్న దేవాలయములలో ఒక్కొక్క దేవాలయములో శిల్పాచార్యులను నియమించి శిథిలావస్థలు చెందుచున్న దేవాలయములను రక్షించవలయుననియు, ఆలవాళాలు గ్రామాలలోయున్న వడ్రం కమ్మరం పనివారికి ట్రాక్టర్సు రావటంవలన వృత్తి దెబ్బతిన్నవారికి దేవాలయములో శిల్పాచార్యులను ప్రభుత్వమువారు నియమించి పనివారికి పనికల్పించవలయునని యీ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు

తాలూకా విశ్వబ్రాహ్మణ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ పట్నాల గంగరాజు నివేదికను సమర్పిస్తూ యిలాఅన్నారు.

"నేటికి ఒకసంవత్సరకాలమునకు సంఘమును స్థాపించుకొని, యింతతక్కువ వ్యవధిలో 4 శిక్షాసంఘములు, 10 గ్రామ సంఘములు ఏర్పాటు చేసుకొన్నాము ఆర్థికకోటుతో ప్రారంభింపబడి, అత్యంత వ్యయప్రయాసలుపడి 300 రూపాయలు రమారమిగా నిల్వచేసుకోగలిగాము ఇదిగాక హైదరాబాదు రాష్ట్రసంఘ సమావేశములకు 118 రూపాయల విరాళంగా పంపగలిగాం ఇంత స్వల్పకాలవ్యవధిలో యీ అభివృద్ధిని సాధించినందుకు మనము కొంతసంతోషపడవలసియున్నది. అయినా అనుకొన్నంత అభివృద్ధి జరుగలేదు అని అనుకోవలసియున్నది

మనజాతీయులు మానవ సమాజములో పురోగమించాలంటే ఐకమత్యం, త్యాగం, మంచినడత, ముఖ్యావసరములు, లేనిచో ఒకప్పుడు సమాజములో అగ్రగాములమనియు, విజ్ఞాన సంపన్నులమనియు, సర్వకళా ప్రవీణులమనియూ పేరుగాంచిన మనము యిప్పటికంటేదిగజారిపోయి, వ్యర్థులమై నికృష్టులమగుదుమని మన జాతీయులను హెచ్చరించుచున్నాను

ప్రభుత్వంవారు ప్రతి పౌరునకు అనేక పదుపాయములు, అవకాశములు కలుగజేయుచున్నారు, ఈ అవకాశములు మనమూ, మనమనుగడకు మన భావిసంతానము పురోగమించుటకు వినియోగించుకొని సంఘప్రతిష్ఠనిలపాలి, తప్పని సరిగా విద్యాభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనాకలదు ఈపని వ్యక్తిగతంగా అసాధ్యమైతే సంఘపరంగా సాధించాలి. అందుకే మనకు సంఘము అత్యంత అవసరం- సంఘబలమే ఆత్మబలము ఆత్మబలమే మానవ సమాజములో మనము పొందగలఅభివృద్ధి-

గనుకవిశ్వబ్రాహ్మణ సోదరులెల్లరు, నిండు హృదయంతో మన సంఘమును అభివృద్ధిపరచి ప్రతి గ్రామములోను, ప్రతిఫిర్కాలోను, సంఘాలు స్థాపించి విరివిగా చందాలు వసూలుచేసి బీద విద్యార్థుల విద్యాభివృద్ధికి హృదయపూర్వకంగా తోడ్పడి జాతిని పటిష్ఠముగా రూపొందించాలి- సంఘ కార్యకలాపాలలో సలహాలుయిచ్చి తోడ్పడుతున్న శ్రీవాడేవు గోపాల కృష్ణ [ఎం ఎల్ ఏ] ప్రభృతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను."

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్కు, మార్చి 17

ప్రారంభం	35 49
ముగింపు	35 37

సభ్యుల విజ్ఞప్తి

[మొదటిపేజి తరువాయి]

శ్రీ గోపిడి గంగారెడ్డి (కాం) హరిజనులకు ప్రత్యేకవాడలు ఉండటం వలన అస్పృశ్యత, కులవివేదాలు కొనసాగుతాయన్నారు దీనికొరకు హరిజనులు గ్రామ మధ్యలో నివసించే ఏర్పాట్లు జరగాలి

శ్రీ వి. రామారావు (కాం) ప్రభుత్వం భూములిస్తుంది హరిజనులకివ్వాలనీ లేకపోతే హరిజనులు భూములు కొనడానికిగాను వారికి దీర్ఘకాలికబుణాలనివ్వాలనీఅన్నారు

శ్రీ గంజినాగేశ్వరరావు (కమ్యూ) ఏజన్సీ ప్రాంతాలలోని ప్రజలకు సౌకర్యాల్ని అధికంచేయాలన్నారు

శ్రీ ఆరిగె రామస్వామి (డెమో) సాంఘిక విప్లవం రానిదేఅస్పృశ్యతా సమస్య పరిష్కారం కాదన్నారు. ప్రస్తుతం అస్పృశ్యతా నివారణకు జరిగే ప్రయత్నాలన్నీ కపటమైనవన్నారు

శ్రీ కాళ్ళూరి జియ్యర్ దాస్ (కాం) సబ్సిడీయిచ్చే హరిజనహాస్టల్స్ మేనేజిమెంటును స్వాధీనపర్చుకోవాలనే ప్రభుత్వనిర్ణయానికి హర్షం ప్రకటించారు హరిజన దినోత్సవం ఫార్సు అన్నారు

శ్రీ నంబూరి శ్రీనివాసరావు [కాం] అస్పృశ్యతపై స్త్రీల పైఖరి కారణంగా యీపని సంతృప్తికరంగా జరగడం లేదన్నారు అందువలన స్త్రీలు యీవిషయంలో శ్రద్ధతీసుకొని అస్పృశ్యతను నివారించాలన్నారు

శ్రీ రాజారాం [కాం] హరిజనులకు నేత్రగృహ వసతి పథకాల్ని పునఃపరిశీలించాలన్నారు

శ్రీ జి సూర్యనారాయణ [సీపీ] సంఘసంక్షేమశాఖ డబ్బును దుర్వినియోగం చేస్తున్నదన్నారు

శ్రీమతి ఎల్లావగడ సీతాకుమారి [కాం] హరిజన సంక్షేమ శ్రేయకలాపాలకు మరింత మొత్తాన్ని ఖర్చుచేయాలన్నారు బహిరంగ ప్రదేశాలలో భిక్షకవృత్తిని నిషేధించడానికి శాసనాన్ని తేవాలన్నారు

శ్రీమతి బి రుక్మిణి (కాం) అన్ని పాఠశాలలలో లీడ్ మంజ్యాస్థులకూ ఉచితంగా ప్రతి సంవత్సరం పుస్తకాలు పరఫరాచేయాలనిపిస్తుంచు

శ్రీ పెద్దన్న (కమ్యూ) ఆపోజిషన్ పార్టీస్ వారు గతంలో మాట్లాడినట్టూ [illegible]

ప్రకటన

ఇందు మూలమున వారందరికి తెలియజేయునదేమనగా నా భర్త యగు బిలనిక లక్ష్మయ్య, పాటస్ ఘాన్స్‌మండి హైదరాబాద్ వారికి తెలియచేయునదేమనగా నన్ను వివాహమాడి 2 సంవత్సరములు దాటినవి కాని 16 మాసముల నుండి నన్ను తీసుకపోతు లేవు నా తల్లి దిక్కులేనిది అప్పు కాస్త నడుపుకుంటున్నది కావున 16 మాసములకు నెల 1 కి రు 15 చొప్పునకట్టి వారము దినములలో నన్ను తీసుకపోగలవు లేనిచో నేను రెండవ వివాహము చేసికోగలను తరువాత నాపై నిరోటి అధికారము ఉండకూడదు

ఇట్లు
బిలనిక రాములమ్మ,
నివాసము మేడిచల్ తాలూకా.



ప్రకటన

ఇందుకు సంబంధించిన వారందరికి తెలియజేయునదేమనగా నా క్లయింట్ శ్రీమతి నూకల భారతీదేవి భర్త ఎన్. రామచంద్రారెడ్డి గారు, హైదర్ గూడ, హైదరాబాద్ లోగల యింటి నెం. ఎ-10-190 ని కొనుటకు నిశ్చయించి, యింటి యజమానియైన శ్రీ ప్రకాష్ పటేల్, తండ్రి చంద్రప్ప పటేల్, డిప్యూటీ కమీషనర్ హాస్పిటల్ మైసూరు రాష్ట్రము వారితో అగ్రిమెంటు చేసుకొనైనది. కావున పై యింటికి పూర్తి పైకము చెల్లించి 1959 ఏప్రిల్ నెలలో రిజిస్టరు చేయించుకొంటలంచియున్నందున పై అస్తికి ఎవరికైన, ఏవిధమైన లిఖితపూర్వకమైన డాక్యుమెంట్సుతో హక్కు వుండే యెడల అట్టివారు 1959 మార్చినెల 30 తారీఖులోపు మాకు తెలియపరచవలెను

ఇట్లు
పి. బాబులురెడ్డి,
అడ్వకేట్,
బర్కత్‌పుర, హైదరాబాద్
ఫోన్ 34336.

ప్రకటన

ఇందుకు సంబంధించిన వారందరికి తెలియజేయునదేమనగా నా క్లయింట్ శ్రీమతి నూకల భారతీదేవి భర్త ఎన్. రామచంద్రారెడ్డి గారు, హైదర్ గూడ, హైదరాబాద్ లోగల యింటి నెం. ఎ-10-190 ని కొనుటకు నిశ్చయించి, యింటి యజమానియైన శ్రీ ప్రకాష్ పటేల్, తండ్రి చంద్రప్ప పటేల్, డిప్యూటీ కమీషనర్ హాస్పిటల్ మైసూరు రాష్ట్రము వారితో అగ్రిమెంటు చేసుకొనైనది. కావున పై యింటికి పూర్తి పైకము చెల్లించి 1959 ఏప్రిల్ నెలలో రిజిస్టరు చేయించుకొంటలంచియున్నందున పై అస్తికి ఎవరికైన, ఏవిధమైన లిఖితపూర్వకమైన డాక్యుమెంట్సుతో హక్కు వుండే యెడల అట్టివారు 1959 మార్చినెల 30 తారీఖులోపు మాకు తెలియపరచవలెను

ఇట్లు
పి. బాబులురెడ్డి,
అడ్వకేట్,
బర్కత్‌పుర, హైదరాబాద్
ఫోన్ 34336.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్యాలయం

రెండవ నోటీసు

ఈ క్రింది పనులకు సంవత్సరాది కాంట్రాక్టు రేటు కొరకు పిలువబడిన టెండర్లు 26-3-1959 సాయంత్రం 3 గంటలకు వరకు పిలువబడుచున్నవి.

1. రామగుండం పవర్ హౌసునుండి రైలుబోగ్గు బూడిద తొలగుటకు
2. రామగుండం పవర్ హౌసు నుండి రైలుబోగ్గు బూడిద తీసివేయుటకు
3. బొగ్గు ఎక్కించుటకు దింపుటకు,

టెండరు ఫారములు అసిస్టెంటు అకౌంటంట్సు ఆఫీసుకు- జనరేషన్ సర్కిల్- నెం 3-5-872 హైదరుగూడ, హైదరాబాదు వద్ద యున్నటువంటి గవర్నమెంటు ఫారములు రూ 1. రుసుముచెల్లించి పొందవచ్చును ఈ టెండరు ఫారములు ఆదివారము లేక యితర శలవు రోజులలో తప్ప ప్రతిరోజు 20-3-59 వరకు కార్యాలయ సమయములందు దొరకగలవు. టెండర్లు 26-3-1959 వరకు సూపరింటెండింగు ఇంజనీయరు విద్యుచ్ఛక్తి- జనరేషన్- నం 3-5-827 హైదర్ గూడ, హైదరాబాదుకు క్లుప్తముగా వ్రాసి పంపవలెను

టెండర్లు తేది 27-3-59 న 12 గంటల మధ్యాహ్నం టెండర్లు యిచ్చిన వారి సముఖమునందు తెరువబడును

సూపరింటెండింగు ఇంజనీయరు యేలాటి టెండరు, లేక టెండర్లు నిరాకరించుటకును, వేలము వేయుటకును అధికారము కలిగియున్నాడు, అతని నిర్ణయమునకు టెండర్లు యిచ్చిన వారందరు బాధ్యులు.

సూపరింటెండింగు ఇంజనీయరు
జనరేషన్ సర్కిల్

రేపు సా॥ 6-30 నుండి విడుదల
"ఘర్ సంసార్" చిత్రము తరువాత సమర్పించుచున్న అత్యుత్తమ చిత్రము
పుష్ప పిక్చర్స్ సమర్పించు
* దుల్హన్ *

డా॥ నిరూపాయ్, రాజ్‌కుమార్, నందా, జీవన్, జాగిర్‌దార్ షీలా, మనోరమ, భగవాన్ అండ్ ఆగ
దర్శకత్వం రవి సంగీతం వి ఎమ్ వ్యాస్,
ఒకే పర్యాయము.
రాయల్ & లిబర్టి
హైద్రాబాద్.
(Trupix) విజయ విడుదల.

Edited Printed and Published by N NarothamReddy M.A for the Golkonda Publication Ltd Golkonda press Hyderabad (A P)